




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 36, పేజీలు - 08

గురువారం, జులై 10, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati










## ప్రధానమంత్రి మోదీకి నమీబియా అత్యున్నత పురస్కారం

2లో..



## హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు అరెస్ట్

2లో..



## నిరసనకారులను కాల్చిపారేయండి

2లో..



## క్లబ్‌లు, పబ్‌లకు పిలవొద్దు చట్టసభలకు రండి చర్చిద్దాం

2లో..



# చెల్లి ఒక దారిలో.. అన్న మరో దారిలో

### - బీఆర్ఎస్ ఎటుపోతోంది.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గడచిన దశాబ్దంగా తెలంగాణ రాజకీయాలలో భారత రాష్ట్ర సమితికి విశిష్టమైన స్థానం ఉంది. 10 సంవత్సరాలుగా ఆ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉంది. సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష స్థానానికి పరిమితమైంది. వాస్తవానికి హ్యాట్రిక్ సాధిస్తామని మూడోసారి కూడా అధికారాన్ని దక్కించుకుంటామని కేసీఆర్ నుంచి మొదలుపెడితే హరీష్ రావు వరకు అందరు గొప్ప గొప్ప ప్రకటనలు చేశారు. కానీ వాస్తవ రూపంలో అందుకు భిన్నమైన ఫలితాలు వచ్చాయి. దీంతో రెండు పర్యాయాలు అధికారాన్ని దక్కించుకున్న గులాబీ పార్టీ ప్రతిపక్షానికి పరిమితం కావాల్సి వచ్చింది.ప్రతిపక్ష పార్టీ అధికారం కోసం అనేక ప్రయత్నాలు చేస్తుంది. ప్రజా ఉద్యమాలను నిర్మిస్తుంది. ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకొస్తుంది. ప్రభుత్వం చేయలేని పనులను ప్రశ్నిస్తుంది. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తుంది. అయితే ప్రతిపక్షంగా భారత రాష్ట్ర సమితి ఇవన్నీ చేస్తున్నప్పటికీ.. ఆ పార్టీలో కీలకమైన శక్తులుగా ఉన్న కల్వకుంట్ల తారకరామారావు, కల్వకుంట్ల కవిత ఎవరిదారి వారు చూసుకుంటున్నట్టు కనిపిస్తోంది. కల్వకుంట్ల తారక రామారావు గులాబీ పార్టీకి కార్య నిర్వాహక అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. కల్వకుంట్ల కవిత ఆ పార్టీకి శాసనమండలి సభ్యురాలిగా ఉన్నారు. ఇటీవల కాలంలో అన్నా చెల్లి మధ్య విభేదాలు వచ్చాయని తెలుస్తోంది. ముఖ్యంగా వీరిద్దరూ ఎవరికి వారుగా కార్యక్రమాలు చేపట్టడం.. రాజకీయాలు చేస్తూ ఉండడం శ్రేణులకు నచ్చడం లేదు. ఒకే గొడుగు కింద

2లో..

## ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా బీహార్‌లో విపక్షాల ఆందోళన

- ఓటర్ల జాబితా సవరణ, కొత్త కార్మిక చట్టాలపై ఉమ్మడి పోరాటం
- రాష్ట్రవ్యాప్తంగా మహాఘట్‌బంధన్ పార్టీల 'చక్కా జామ్', రాస్తారోకోలు
- భారత్ బంద్‌కు మద్దతుగా కొనసాగుతున్న నిరసనలు
- పలుచోట్ల రైల్వే ట్రాక్‌ల దిగ్బంధనం, టైర్లు కాల్చి ఆందోళనలు

2లో..



## కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ నిర్ణయాలు ఓ మరణశాసనం

- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, జగన్ బంధంతో తెలంగాణకు తీవ్ర నష్టం
- రాయలసీమకు మేలు చేసేలా కేసీఆర్ వ్యవహరించారని ఆరోపణ
- జూరాల నుంచే నీళ్లు తెచ్చుకుంటే ఏపీకి అవకాశం దక్కేది కాదు
- కేసీఆర్ వల్లే రాష్టానికి విద్యుత్ భారం పెరిగిందన్న రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ ముఖ్యమంత్రులు కె. చంద్రశేఖర్ రావు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మధ్య ఉన్న అనుబంధం కారణంగా తెలంగాణకు పూడ్చలేని నష్టం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర రైతాంగానికి మరణశాసనంగా మారాయని ఆయన ఆరోపించారు. బుధవారం కృష్ణా జలాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం సీఎం రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. "బేసిన్లు, బేషజాలు లేవంటూ కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, వాటిని కృష్ణా, పెన్నా బేసిన్లకు తరలించి రాయలసీమను రతనాల సీమ చేస్తానని చెప్పారు. ఇందులో భాగంగా జగన్‌కు సలహాలు ఇవ్వడమే కాకుండా, టెండర్లు, జీవోల విషయంలోనూ

2లో..

## కరీంనగర్‌లో మోదీ గిఫ్ట్ ప్రారంభం

### - 20,000 సైకిళ్ల పంపిణీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్‌లో కేంద్ర ప్రభుత్వం తరఫున మోదీ గిఫ్ట్ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. "లక్ష్యమొకటే – విద్య అభివృద్ధి" అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్లు, మోదీ కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ఆయన తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తొలి దశలో

2లో..

## తప్పుడు ప్రచారాలపై స్పందించకపోతే పదవులు పోతాయి

- మంత్రులకు చంద్రబాబు సీరియస్ వార్నింగ్
-- విపక్షాల తప్పుడు ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆదేశం
- పనితీరు బాగోకపోతే కొత్తవారికి అవకాశం ఇస్తానని స్పష్టీకరణ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ చేసే తప్పుడు ప్రచారాలపై ఎందుకు స్పందించడం లేదని మంత్రులను సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీ కేబినెట్ భేటీలో ఎజెండాపై చర్చ ముగిసిన తర్వాత మంత్రులతో రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు రాజకీయ అంశాలపై తక్షణ స్పందన ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఓ మహిళా ఎమ్మెల్యేపై వైసీపీ అత్యంత దారుణంగా మాట్లాడితే స్పందించడానికి ఎందుకు సమయం తీసుకున్నారని ప్రశ్నించినట్లుగా తెలుస్తోంది.

2లో..

## విజయవాడ లెనిన్ సెంటర్ పేరు మార్చాలి

### - బీజేపీ కొత్త చీఫ్ మాధవ్ తొలి డిమాండ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా అనూహ్యంగా ఎంపిక అయిన మాధవ్ పార్టీ పగ్గాలు చేపట్టారు. సుదీర్ఘ కాలం మాధవ్ కుటుంబం పార్టీకి చేసిన

2లో..

## నెక్స్ట్ నా ప్రభుత్వమే.. గుర్తుంచుకోవాలి

- రైతుల పట్ల పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ జగన్
- ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండని పోలీసులకు హెచ్చరిక
- రాబోయేది జగన్ ప్రభుత్వమనేది గుర్తుంచుకోవాలని వ్యాఖ్య

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్ర ఉద్రిక్తతల మధ్యే చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న తోతాపురి మామిడి రైతులని పరామర్శించారు. జగన్ టూర్ సందర్భంగా పోలీసులు భారీగా ఆంక్షలు విధించినా వాటిని లెక్కచేయకుండా జనం కూడా అంతే భారీగా తరలివచ్చారు. దీంతో వారిని అదుపు చేయలేక పోలీసులు చేతులెత్తేసిన పరిస్థితి కనిపించింది. ఈ నేపథ్యంలో రైతుల్ని పరామర్శించిన జగన్ చంద్రబాబు ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.



బంగారుపాళ్యం మార్కెట్‌యార్డును సందర్శించిన జగన్ మామిడి రైతులను కలిసి,

2లో..

## రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి గ్రీన్ సిగ్నల్

### - యూరియా అధిక వాడకంపై ఆందోళన

- తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరాకు జేపీ నడ్డా హామీ
- యూరియా వాడకం 21 శాతం పెరగడంపై కేంద్రం ఆందోళన
- ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలని అధికారులకు సూచన
- సేంద్రియ సాగుకు 'ప్రణామ్' పథకం ద్వారా ప్రోత్సాహం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రైతాంగానికి సంబంధించిన విషయంలో ముఖ్యమంత్రి రేవంతరెడ్డి విజ్ఞప్తిపై కేంద్రం సానుకూలంగా స్పందించింది. రెండు రోజుల కిందట ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి జేపీ నడ్డా ను కలిసి ఖరీఫ్ సీజన్‌లో



2లో..



## ఓవైసీ కాలేజీని మాత్రమే వదిలేశాం

- సామాజిక ప్రయోజనాలే కీలకమన్న రంగనాథ్ - అందుకే ఫాతిమా కాలేజీ కూల్చటం లేదు
- ఎంఐఎం నేతల నుంచి వెయ్యి కోట్ల ఆస్తులు రికవరీ చేశాం - హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్లారిటీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాదాబ్ సకలం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఓవైసీ ఫాతిమా కాలేజీని ఎందుకు కూల్చివేయటం లేదన్న ప్రశ్నకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. ఈ కాలేజీ ఫుల్ ట్యాంక్ లెవెల్‌లో నిర్మించినందున గత సెప్టెంబర్‌లో తొలగిస్తామని చెప్పినప్పటికీ సామాజిక కారణాలవల్లే కూల్చివేతను నిలిపివేశామని ఆయన వివరించారు. ఈ అంశంపై బీజేపీ నాయకులు ముఖ్యంగా ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల ఇండ్లు మాత్రమే కూల్చుతుందని, కాంగ్రెస్, ఎంఐఎం నేతల భవనాల జోలికి వెళ్లడం లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. హైడ్రా వ్యవస్థ ఎవరి ప్రయోజనాల కోసం ఏర్పాటు చేశారో రేవంత్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కమిషనర్ వివరణ ప్రాధాన్యత సంతరించుకుంది. ' ఫాతిమా కాలేజీ పేద ముస్లిం మహిళల కోసం కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందిస్తోంది. ఇక్కడ ఎలాంటి ఫీజులు వసూలు చేయరు. 10,000 మందికి పైగా బాలికలు, యువతులు ఈ సంస్థలో విద్యను అభ్యసిస్తూ, వెనుకబాటుతనం నుంచి విముక్తి పొందుతున్నారు.

2లో..

## హైదరాబాద్‌లో కల్తీ కల్లు కలకలం

- కల్తీ కల్లు ఘటనలో ఐదుగురికి చేరిన మృతుల సంఖ్య
- నిమ్స్‌లో 22 మందికి చికిత్స అందిస్తున్న వైద్యులు



2లో..

ప్రజాప్రశ్న

హైదరాబాద్, గురువారం 10, జులై 2025

# ప్రధానమంత్రి మోదీకి నమీబియా అత్యున్నత పురస్కారం

**- అవార్డును ప్రదానం చేసిన అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ పురస్కారాన్ని చేర్చుకున్నారు. ఐదు దేశాల పర్యటనలో చివరిగా నమీబియాకు చేరుకున్న ఆయన, ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్'ను అందుకున్నారు. బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా ఈ గౌరవాన్ని ప్రధాని మోదీకి అందజేశారు. ఈ పురస్కారం పొందిన తొలి భారతీయ నేతగా ప్రధాని మోదీ నిలవడం గమనార్హం. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన అందుకున్న 27వ అంతర్జాతీయ పురస్కారం ఇది. ప్రధానమంత్రి హోదాలో నరేంద్ర మోదీ నమీబియాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటన సందర్భంగా ఆయన ఆ దేశ అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ఆరోగ్య సంరక్షణ, ఇంధనం వంటి కీలక రంగాల్లో సహకారం కోసం నాలుగు ఒప్పందాలపై సంతకాలు చేశారు. కాగా, నమీబియాలో పర్యటించిన మూడో భారత ప్రధానిగా మోదీ నిలిచారు. ఈ నెల 2న ప్రారంభమైన ప్రధాని ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాలను సందర్శించారు. బ్రెజిల్‌లోని రియోలో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా పాల్గొన్నారు. ఈ పర్యటనలో అర్జెంటీనా మినహా మిగిలిన నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

# హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు అరెస్ట్

**- విజిలెన్స్ నివేదిక ఆధారంగా సీఐడీ చర్యలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఐపీఎల్ టిక్కెట్లకు సంబంధించి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు (ఎస్‌ఆర్‌హెచ్) వివాదంలో సీఐడీ చర్యలు చేపట్టింది. ఐపీఎల్ సందర్భంగా టిక్కెట్ విషయంలో హెచ్‌సీఏ బెదిరింపులకు పాల్పడినట్టు ఎస్‌ఆర్‌హెచ్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు చేసిన సీఐడీ, హెచ్‌సీఏ ఛైర్మన్ జగన్మోహనరావుతో పాటు మరొకరిని అరెస్ట్ చేసింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌పై సీఐడీ కేసు నమోదుచేసింది. హెచ్‌సీఏలో భారీగా అక్రమాలు జరిగినట్టు గుర్తించిన విజిలెన్స్ చర్యలకు సిఫార్సు చేసింది. లక్నోతో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీకి హెచ్‌సీఏ తాళాలు వేసింది. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే.. 10 శాతం టిక్కెట్లు ఇవ్వడానికి సన్‌రైజర్స్ అంగీకరించింది. కానీ, తనకు వ్యక్తిగతంగా టిక్కెట్ ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేసినట్టు తేలింది. అడిగినన్ని టిక్కెట్లు ఇవ్వకుంటే మ్యాచ్ జరగనివ్వనని బెదిరించారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ విశాఖపట్నాన్ని తమ హోమ్ గ్రౌండ్ చేసుకోవాలంటూ ఆఫర్ కూడా ఇవ్వడం గమనార్హం. ఒకానొక దశలో తమ హోమ్ గ్రౌండ్ అయిన ఉప్పల్ స్టేడియాన్ని వదిలి వెళ్తామంటూ సన్‌రైజర్స్ అసహనాన్ని వ్యక్తం చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఆరోపణలపై దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాస్‌ల విషయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రకటన చేయడం కలకలం రేగింది. ఐపీఎల్ ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10 శాతం ఉచిత టిక్కెట్లు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఎస్‌ఆర్‌హెచ్ ఇవ్వాలి. అందులో భాగంగా 50 టిక్కెట్ల సామర్థ్యం ఉన్న కార్పొరేట్ బాక్స్‌ను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు కేటాయించారు. కానీ, ఈ సీజన్‌లో ఆ బాక్స్ సామర్థ్యం 30కి తగ్గిపోయిందని, అదనంగా మరో 20 టిక్కెట్లు కావాలని హెచ్‌సీఏ డిమాండ్ చేసింది. దీనిపై ఎస్‌ఆర్‌హెచ్ ప్రతినిధులు చర్చిద్దామని చెప్పగా లక్నోతో మ్యాచ్ సందర్భంగా హెచ్‌సీఏ అధికారులు వారి కార్పొరేట్ బాక్స్‌కు తాళం వేశారు. 20 టిక్కెట్లు ఇస్తేనే తాళం తీస్తామని ఒత్తిడి తెచ్చిందని ఆరోపణలు వచ్చాయి. సీఎం ఆదేశాలతో విజిలెన్స్ దర్యాప్తు చేపట్టి నివేదికను అందజేసింది. ఈ సిఫార్సుల ఆధారంగానే సీఐడీ కేసు నమోదుచేసి తాజాగా ఇద్దర్ని అరెస్ట్ చేసింది.

# నిరసనకారులను కాల్చిపారేయండి

**- షేక్ హసీనా ఆడియో లీక్**

**ఢాకా (ప్రశ్న న్యూస్)** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు సంబంధించిన ఒక కీలకమైన ఆడియో లీక్ కావడంతో రాజకీయంగా పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గత సంవత్సరం జరిగిన ఆందోళనల సమయంలో నిరసనకారులపై కాల్పులు జరపాలని ఆమె స్వయంగా ఆదేశించినట్లు ఈ ఆడియోలో ఉంది. ఈ ఉదంతం ఇప్పుడు బంగ్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. బీబీసీకి చెందిన పత్రాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు ఈ వార్తను ప్రచురించాయి. దీని ప్రకారం, గత సంవత్సరం జులై 18న ఢాకాలోని తన అధికార నివాసం 'గణభబన్' నుంచి ఒక ఉన్నత పోలీస్ అధికారికి హసీనా ఫోన్‌లో ఈ ఆదేశాలు జారీ చేశారు. "నిరసనకారులను అణచివేయడానికి ప్రాణాంతక ఆయుధాలు వాడండి. వాళ్లు ఎక్కడ కనిపిస్తే అక్కడ కాల్చేయండి" అని ఆమె ఆదేశించారు. ఈ ఆదేశాలు జారీ అయిన కొద్ది గంటలకే పోలీసులు నిరసనకారులపై బలప్రయోగం చేసినట్లు బీబీసీ నివేదిక వెల్లడించింది. కాగా, బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారి తీవ్ర అల్లర్లకు దారితీశాయి. ఈ ఘర్షణల్లో సుమారు 1,400 మంది మరణించినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఈ నిరసనలు తీవ్రరూపం దాల్చడంతో హసీనా ప్రభుత్వం కుప్పకూలింది. అనంతరం ఆమె దేశం విడిచి భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ప్రస్తుతం మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం హసీనాను తిరిగి దేశానికి రప్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఆమెపై బంగ్లాదేశ్‌లో ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించడం కూడా గమనార్హం.

# క్లబ్‌లు, పబ్‌లకు పిలవొద్దు చట్టసభలకు రండి చర్చిద్దాం

**- కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి కౌంటర్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కృష్ణా, గోదావరి జల అంశాలపై చట్టసభల్లో చర్చకు రావాలని సూచించాం కానీ వీధుల్లో, క్లబ్బుల్లో, పబ్బుల్లో కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాభవన్ లో బనకచర్ల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని సూచించాం కానీ సవాల్ చేయలేదన్నారు. కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామన్నానని చెప్పానన్నారు. కానీ ఒకాయన ప్రెస్ క్లబ్ కు వెళ్లి చర్చకు రమ్మని సవాల్ చేశారని ఇకనైనా వీధులు, పబ్బులు, క్లబ్బులు కాకుండా చట్టసభల్లో చర్చకు రావాలన్నారు. తనను సవాల్ చేసిన వ్యక్తి పేరు ఎత్తడం కూడా తనకు ఇష్టం లేదని కేటీఆర్ గురించి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానిచారు.

# చెల్లి ఒక దారిలో.. అన్న మరో దారిలో

ఉన్నప్పటికీ ఎవరికి వారే అన్నట్టుగా కేటీఆర్, కవిత వ్యవహరిస్తుండడంతో పార్టీలో విభేదాలకు కారణమవుతుందని తెలుస్తోంది. ఇటీవల కాలంలో కేటీఆర్, కవిత వేరువేరుగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తున్నారు. తన తండ్రిని కాళేశ్వరం కమిషన్ విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ కవిత జాగృతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మరోవైపు కేటీఆర్ కూడా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వచ్చారు. ముఖ్యమంత్రితో చర్చకు సిద్ధమని ప్రకటించారు. సరిగ్గా ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లిన సమయంలో ఆయన ప్రెస్ క్లబ్ రావడం విశేషం అయితే ఈ రెండు కార్యక్రమాలు కూడా ఎవరికి వారుగా చేసుకున్నారు.

చూడబోతే మీకు మీరే, మాకు మేమే అన్నట్టుగా కేటీఆర్, కవిత వ్యవహార శైలి ఉందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కవిత ఇటీవల రైల్ రోకో ఉద్యమానికి పిలుపునిచ్చారు. ఈ ఉద్యమానికి గులాబీ పార్టీలోని కేటీఆర్ వర్గం దూరంగా ఉన్నట్టు తెలుస్తోంది. కెసిఆర్ పక్షంగా ఉన్న నాయకులు కూడా అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ఫలితంగా రైల్ రోకో ఉద్యమాన్ని మొత్తం కవితనే ముందుండి నిర్వహిస్తున్నారు.

ఇలా వారిద్దరు ఎవరికి వారిగా ఉండిపోవడం కార్యకర్తలకు మిగుడు పడటం లేదు. ఇక కేటీఆర్ వైపు హరీష్ రావు చేరిపోయారు. మాజీ మంత్రులు కూడా ఆయన వైపే ఉన్నారు. కీలకమైన నాయకులు లేకపోయినప్పటికీ కవిత ఉద్యమాలు సాగిస్తున్నారు. ఇలా ఎవరికి వారుగా బల నిరూపణ చేపట్టే కార్యక్రమాలు నిర్వహిస్తే అంతిమంగా పార్టీలో ఉన్న లుకలుకలు బయటపడతాయని ఎన్నికల సమయం వరకు అవన్నీ ఆగాధం లాగా మారిపోతాయని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

# ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా బీహార్‌లో విపక్షాల ఆందోళన

పాట్నా (ప్రశ్న న్యూస్) కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్), కొత్త కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా బీహార్‌లో విపక్షాలు భారీ ఆందోళనకు పిలుపునిచ్చాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ పాట్నాలో సంయుక్తంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. ఉదయం 10 గంటలకు గోలంబర్‌లోని ఆదాయపన్ను కార్యాలయం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వరకు వీరిద్దరి నేతృత్వంలో భారీ ర్యాలీ ప్రారంభమైంది. అసెంబ్లీ ఎన్నికల ముందు ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై మహాఘట్‌బంధన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 'చక్కా జామ్' నిర్వహిస్తోంది. హాజీపూర్, సోన్‌పూర్‌లలో ఆర్జేడీ కార్యకర్తలు టైర్లను కాల్చి రోడ్లను దిగ్బంధించారు. హాజీపూర్‌లోని గాంధీ సేతును ఆర్జేడీ మద్దతుదారులు అడ్డుకోగా, సోన్‌పూర్‌లో స్థానిక ఎమ్మెల్యే ముఖేశ్ రోషన్ ఆందోళనకు నాయకత్వం వహించారు. జెహానాబాద్‌లో ఆర్జేడీ విద్యార్థి విభాగం రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించి నిరసన తెలిపింది. ఈ ఆందోళన కార్యక్రమాలకు కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలు, వికాశ్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ), స్వతంత్ర నేత పప్పు యాదవ్‌తో కూడిన మహాఘట్‌బంధన్ మద్దతు ప్రకటించింది. అత్యంత తక్కువ సమయంలో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ గందరగోళం సృష్టిస్తోందని, ఇది అధికార ఎన్డీయేకు ప్రయోజనం చేకూర్చేందుకేనని తేజస్వి యాదవ్ ఆరోపించారు. 10 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న భారత్ బంద్‌కు మద్దతుగా కూడా ఈ నిరసనలు కొనసాగుతున్నాయి. కీలక ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ నిర్ణయాలు ఓ మరణశాసనం

సహకరించారు" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రానికి వచ్చిన నీటిని వచ్చినట్లే ఒడిసి పట్టుకోవాల్సింది పోయి, ఏపీకి వెళ్లాక చివరిలో తీసుకోవడం వల్ల తెలంగాణ తీవ్రంగా నష్టపోయిందని ఆయన అన్నారు.తుంగభద్ర, కృష్ణా జలాలు మొదట గద్వాలలోని జూరాలకు వస్తాయని, అక్కడే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ప్రాజెక్టులకు నీటిని తరలించి ఉంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదని రేవంత్ అభిప్రాయపడ్డారు.

కేసీఆర్ తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్లే కృష్ణా పరివాహక ప్రాంత రైతులు నష్టపోయారని అన్నారు. "గత ప్రభుత్వం సరిగ్గా వాదించి ఉంటే హైదరాబాద్ తాగునీటి సమస్య తీరేది. అంతేకాకుండా, ప్రాజెక్టులలో రాష్ట్రానికి రావాల్సిన వాటా కోల్పోవడం వల్ల తక్కువ ధరకు లభించాల్సిన విద్యుత్‌ను కూడా కోల్పోయాం" అని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే హక్కు కేసీఆర్‌కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు.

# కరీంనగర్‌లో మోదీ గిఫ్ట్ ప్రారంభం

జిల్లా వ్యాప్తంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి తరగతి నుంచి ఆరో తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి ఈ మోదీ కిట్లను అందజేస్తున్నారు. ఈ కిట్లలో స్కూల్ బ్యాగ్, వాటర్ బాటిల్, నోట్‌బుక్స్ సహా విద్యకు అవసరమైన అన్ని వస్తువులు ఉన్నాయి. అవకాశం ఉన్నంత కాలం ప్రతి ఏడాది ఇదే విధంగా సైకిళ్ల పంపిణీ కొనసాగుతోందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు స్కూల్‌కు వచ్చేందుకు మరింత వీలవుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంతటితో ఆగదని, కరీంనగర్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మోదీ కిట్స్ పంపిణీ చేస్తామని తెలిపారు. సైకిళ్ల కార్యక్రమం పూర్తయిన తర్వాత మోదీ కిట్స్ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే ఎన్ని లక్షల మంది ఉన్నా వాళ్లందరికీ మోదీ కిట్స్ అందజేస్తామని ఆయన తెలిపారు. వీలైనంత త్వరగా ఈ కిట్లు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడమే తన ధ్యేయమని బండి సంజయ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు దేనికీ భయపడకూడదని, వాళ్లకి అన్ని అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

# తప్పుడు ప్రచారాలపై స్పందించకపోతే పదవులు పోతాయి

**వైసీపీ తప్పుడు ప్రచారాలపై వేగంగా స్పందించలేదని చంద్రబాబు అసంతృప్తి**

గతంలో సబ్జెక్టు ప్రకారం రాజకీయాలు నడిచేవన్నారు. ఇప్పుడు సబ్జెక్ట్ ప్రకారం రాజకీయాలపై చర్చ జరగడం లేదని తప్పుడు ప్రచారాలు, వ్యక్తిత్వ హననాలు చేయడం మీదనే రచ్చ చేస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి విషయాల్లో ఎప్పటికప్పుడు స్పందించి వెంటనే కౌంటర్లు ఇవ్వాలని.. ప్రజలకు మంత్రులే నిజాలు చెప్పాలని స్పష్టం చేశారు. గతంలోలా మెతకగా ఉండనని స్పష్టం చేశారు. 1995 సీఎంను చూస్తారని రాజకీయంగా కౌంటర్లు ఇవ్వకపోతే మీ స్థానంలో వేరే మంత్రులు వస్తారని హెచ్చరించారు. ఎవరికీ పదవుల గ్యారంటీ ఉండదన్నారు. గత కేబినెట్ సమావేశాల్లోనూ చంద్రబాబు కొంతమంది మంత్రుల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మంత్రులు తమ విధుల పట్ల తీవ్రంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. "ఎన్నిసార్లు చెప్పినా కొంతమంది మంత్రులు తమ ప్రవర్తనను మార్చుకోవడం లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- గతంలోనూ కేబినెట్ భేటీలో చంద్రబాబు అసంతృప్తి**

మంత్రులు ప్రోటోకాల్ పాటించడం లేదని కార్యకర్తలు, నేతలను కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. కార్యకర్తలు, నేతలకు మంత్రులు గౌరవం ఇవ్వాల్సిందేనన్నారు. మంత్రులు ప్రోటోకాల్ పాటించడం లేదని కార్యకర్తలు, నేతలను కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. కార్యకర్తలు, నేతలకు మంత్రులు గౌరవం ఇవ్వాల్సిందేనన్నారు. పెట్టుబడులు అడ్డుకునేలా వైసీపీ కుట్రలు చేస్తోందని వారిపై విచారణ చేయిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**- ఏపీకి అప్పులు, పెట్టుబడులు రాకుండా.. తప్పుడు ఈ మెయిల్స్**

ఆంధ్రప్రదేశ్ కు అప్పులు రాకుండా, పెట్టుబడులు రాకుండా వివిధ సంస్థలకు, వ్యక్తులకు దాదాపుగా రెండు వందల మేర ఫేక్ ఈమెయిల్స్ పంపారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఏపీ కేబినెట్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ అంశంపై తనకు సమాచారం రావడంతో పంపించిన వ్యక్తి ఎవరో ఆరా తీశానని ఉదయ్ భాస్కర్ అనే జర్మనీలో ఉండే వైసీపీ సానుభూతిపరుడితో ఈ ఫేక్ ఈమెయిల్స్ పంపించారని గుర్తించారు. ఈ అంశంపై చంద్రబాబు స్పందించారు. ఏపీపై కుట్రలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఈ అంశంపై ప్రజలకు నిజాలు వివరించాలన్నారు.

# ఓవైసీ కాలేజీని మాత్రమే వదిలేశాం

పేదల కోసం పనిచేస్తున్న కాలేజీ అయినందునే దానిపై చర్యలు తీసుకోవడానికి వెనుకా ముందు ఆడుతున్నాం. సామాజిక స్పృహతో కాలేజీ నడుస్తుందని, దాని పట్ల మెతకవైఖరి అవలంబిస్తున్నాం.' అని ఏవీ రంగనాథ్ పేర్కొన్నారు. ఎంఐఎం నాయకుల అక్రమ ఆస్తుల వ్యవహారంలో తాము కఠినంగానే వ్యవహరిస్తున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. ఎంఐఎం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కబ్జా చేసిన భారీ నిర్మాణాలను కూల్చివేశామని తెలిపారు.

అంతేకాకుండా 25 ఎకరాల సరస్సును ఫ్లాట్‌గా మార్చిన ఓవైసీ కుటుంబానికి సన్నిహితుడి కట్టడాలను కూడా కూల్చివేశామన్నారు. ఎంఐఎం నాయకుల నుంచి దాదాపు రూ. వెయ్యి కోట్ల ఆస్తులను ఇప్పటికే రికవరీ చేసుకున్నామన్నారు. చాంద్రాయణగుట్టలో ఎంఐఎం కార్పొరేటర్ స్థలాన్ని స్వాధీనపరుచుకున్నామని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునే విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందన్నారు. తాము సామాజిక ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు.

# విజయవాడ లెనిన్ సెంటర్ పేరు మార్చాలి

సేవలను గుర్తించి పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక చేసారు. పలువురు ముఖ్య నేతలు రేసులో నిలిచినా చివరకు మాధవ్ కు పార్టీ బాధ్యతలు అప్పగించింది. పార్టీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత ర్యాలీ నిర్వహించారు. ఎన్డీఏ పార్టీల సమన్వయం గురించి కీలక వ్యాఖ్యలు చేసారు. అదే సమయంలో అధ్యక్షుడి హోదాలో తొలి డిమాండ్ తెర మీదకు తెచ్చారు.ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్ విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిం చారు. లెనిన్ సెంటర్ లో విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. పార్టీ కార్యాలయంలో మాజీ అధ్యక్షురాలు, బీజేపీ ఎంపీ పురంధరేశ్వరి మాధవ్‌కు అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. అనంతరం మాధవ్ ఏపీ నూతన బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. కూటమి పార్టీల సమన్వయంపై కీలక కామెంట్స్ చేశారు. పార్టీలో అందరినీ కలుపుకొని ముందకెళ్తానని మాధవ్ అన్నారు. ఏ నిర్ణయం తీసుకున్నా పార్టీలో అందరి నేతలతో చర్చించి తీసుకుంటానని మాధవ్ వెల్లడించారు.రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి అందరి సలహాలు, సూచనలు తీసుకుంటానని చెప్పారు. కూటమి పార్టీలను సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు తీసుకొని వెళ్తానని చెప్పారు. కూటమి పార్టీలపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని వెల్లడించారు. ఇదే సమయంలో కొత్త డిమాండ్ తెర మీదకు తెచ్చారు. విజయవాడలో లెనిన్ సెంటర్‌కు విశ్వనాథ సత్యనారాయణ పేరు పెట్టాలని మాధవ్ డిమాండ్ చేసారు. లెనిన్ కు మన ప్రాంతానికి ఏంటి సంబంధమని ప్రశ్నించారు. మన దేశానికి ఎలాంటి సంబంధం లేనప్పుడు లెనిన్ పేరు పెట్టాల్ సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. లెనిన్ సెంటర్ పేరు మార్చి విశ్వనాథ సత్యనారాయణ పేరు పెట్టాలని మాధవ్ ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. దీంతో, ఇప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడి హోదాలో చేసిన ఈ డిమాండ్ ఎంత వరకు అమలు అవుతుందనేది ఆసక్తి కరంగా మారు తోంది.

# నెక్ట్స నా ప్రభుత్వమే.. గుర్తుంచుకోవాలి

వారి సమస్యలు ఆరా తీశారు. మామిడి రైతులను నిరంకుశంగా నియంత్రించారని జగన్ ఆరోపించారు. మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చానని తెలిపారు. జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మొహరించి, రైతులను రానీయకుండా అడ్డుకున్నారన్నారు. రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారని, చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారన్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారని, ఎందుకీ ఆంక్షలని ప్రశ్నించారు. అయినా ఇక్కడికి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పుకున్నారని జగన్ తెలిపారు.వరికి కూడా ధర లేదని,కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారని, పెసర, జొన్న, చివరకు మామిడి రైతులకు కూడా కనీస గిట్టుబాటు ధర రావడం లేదని జగన్ ఆరోపించారు. ఒక్క మన రాష్ట్రంలో తప్ప, వేరే రాష్ట్రంలో అయినా కిలో మామిడి రూ.2కి దొరుకుతుందా అని ప్రశ్నించారు. ఎందుకు ధర లేదని ప్రభుత్వాన్ని జగన్ ప్రశ్నించారు. ఇదే మామిడికి మా ప్రభుత్వ హయాంలో కిలో రూ.22 నుంచి రూ.29 వరకు అమ్ముకున్నారని గుర్తుచేసారు. ఏటా మామిడి కొనుగోలు ఉంటుందని, దాన్ని మే మొదటి వారంలో మొదలుపెట్టాలని, కానీ, ఆ పని ఎందుకు చేయలేదని జగన్ ప్రశ్నించారు. జూన్ రెండో వారం తర్వాత మామిడి కొనుగోలు చేయడంతో మొత్తం పంట మార్కెట్‌ను ముంచెత్తిందని, దీంతో కంపెనీలు ధరలు తగ్గించాయని ఆరోపించారు. దీంతో మామిడి రైతులకు దిక్కు తోచడం లేదన్నారు. చిత్తూరు జిల్లాలో 52 పల్ప్ కంపెనీలు ఉన్నాయి, కానీ రైతులకు ధర రావడం లేదన్నారు. కంపెనీలు మామిడి కిలోకు రూ.8 ఇస్తుంటే, ప్రభుత్వం మరో రూ.4 చొప్పున ఇస్తోందని చెబుతున్నారని, మరి ఇక్కడ ఆ ధరకు ఎంత పంట అమ్ముడుపోయిందని అడిగారు. అదే పొరుగున్న ఉన్న కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే కిలో మామిడి రూ.16 చొప్పున కొన్నారన్నారు.వైసీపీ హయాంలో కిలో మామిడి రూ.29 కి కొంటే, ఇప్పుడు కనీసం రూ.12 కూడా రావడం లేదన్నారు. ఇంకా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందడం లేదని,నాడు ఆర్బీకే వ్యవస్థ ప్రతి అడుగులో రైతులకు తోడుగా ఉండేవని,కానీ, ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీరం చేసిందని జగన్ విమర్శించారు. నేడు అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వదలాలని, మొత్తం పంటను ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, మామిడి రైతులను ఆదుకోవాలని జగన్ కోరారు. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి పోరాడుతామని జగన్ హెచ్చరించారు.ప్రభుత్వం ఇంత క్రూరంగా వ్యవహరిస్తోందని, ఎందుకు రైతులను రానీయకుండా అడ్డుకుంటోందని జగన్ ప్రశ్నించారు. దాదాపు 1200 మంది రైతులను అదుపులోకి తీసుకున్నారని, ఇక్కడ ఒకరి తల పగలగొట్టారని, అసలు మీరు మనుషులేనా అని అడిగారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా జగన్ పలుకుతున్నాడని, మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలపై జగన్ మాత్రమే మాట్లాడుతున్నాడని, ఇంకా ఎవరికి ఏ సమస్య వచ్చినా, జగన్ ముందు ఉంటున్నాడని తెలిపారు. వచ్చేది జగన్ ప్రభుత్వమే, ఇది గుర్తు పెట్టుకోండని తెలిపారు.

# రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి గ్రీన్ సిగ్నల్

యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు. తెలంగాణకు సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జేపీ నడ్డా, తెలంగాణ రైతులకు అవసరమైన యూరియాను అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణలో యూరియా ఎరువులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగినంత యూరియా సరఫరా చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నామని కేంద్ర మంత్రి జేపీ నడ్డా చెప్పారు. తెలంగాణ రైతుల డిమాండ్‌ను నెరవేర్చేందుకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ఢిల్లీలో మీడియాతో జేపీ నడ్డా మాట్లాడుతూ రసాయన ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల భూ సారం తగ్గిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీని గురించి తెలంగాణ ముఖ్యమంత్రికి సూచించినట్లు తెలిపారు. 2023-24 రబీ సీజన్‌తో పోలిస్తే 2024-25లో 21 శాతం యూరియా అమ్మకాలు పెరిగాయని ఆయన వెల్లడించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 12.4 శాతం వినియోగం పెరిగిందని చెప్పారు. యూరియాను వ్యవసాయేతర అవసరాలకు వాడకుండా చూడాలని నడ్డా సూచించారు. ప్రత్యామ్నాయ ఎరువులు వినియోగం, సేంద్రీయ వ్యవసాయం ద్వారా రసాయన ఎరువుల వాడకం బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తగ్గించవచ్చని అన్నారు. దీనికోసం పీఎం ప్రణామ్ పథకం గురించి తెలంగాణ అధికారులకు వివరించారు. ఈ విషయాన్ని కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రంజిత్ కుమార్ మిశ్రా తెలియజేశారు. రాష్ట్రంలోని జిల్లాల మధ్య ఎరువుల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను జేపీ నడ్డా ఆదేశించారు. రైతులందరికీ ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# హైదరాబాద్‌లో కల్తీ కల్లు కలకలం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలోని కూకట్పల్లిలో కల్తీకల్లు సేవించిన ఘటనలో మృతుల సంఖ్య మూడుకు చేరింది. కల్తీ కల్లు ఘటనలో చికిత్సపొంది ఇంటికి వెళ్లాక బొజ్జయ్య(55) అనే వ్యక్తి సాయంత్రం చనిపోయాడు. దీంతో కూకట్ పల్లి పోలీసులకు కుటుంబసభ్యులు సమాచారమిచ్చారు. బుధవారం ఉదయం గాంధీ ఆసుపత్రిలో సీతారాం అనే వ్యక్తి చికిత్స పొందుతూ చనిపోగా, హోలిస్టిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ స్వరూప అనే మహిళ రాత్రి చనిపోయింది. ఉదయం స్వరూప కుటుంసభ్యులు అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. అయితే స్వరూప కల్తీ కల్లు తాగడంతోనే మృతి చెందిందని నిర్ధారించుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ కోసం గాంధీ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఈ ఘటనలో అస్వస్థతకు గురైన 22మంది బాధితులకు నిమ్స్‌లో చికిత్స అందిస్తున్నట్లు వైద్యాధికారులు ప్రకటించారు. చికిత్స పొందుతున్న వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. వీరిలో ఇద్దరికి డయాలసిస్ చేయాల్సి ఉందన్నారు. ఇంకా ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి సంబంధించిన వివరాలపై స్పష్టత లేదు. కల్తీ కల్లు ఘటనపై కేపీహెచ్బీ పోలీసులు కేసు నమోదు చేసి కల్లు కాంపౌండ్కు చెందిన ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో నగేష్ గౌడ్, బట్టి శ్రీనివాస్ గౌడ్, టి. శ్రీనివాస్ గౌడ్, టి.కుమార్ గౌడ్, తీగల రమేష్ ఉన్నారు. వీరికి చెందిన ఐదు కల్లు దుకాణాలను, 600 లీటర్ల కల్లును ఎక్సైజ్ అధికారులు సీజ్ చేసి ల్యాబ్కు పంపించారు.

**- బాధితులను పరామర్శించిన మంత్రి జూపల్లి**

కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతకు గురైన వారిని ఉదయం ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఘటనకు కారణమైన కల్లు కాంపౌండ్‌ను సీజ్ చేసినట్టు ఆయన వెల్లడించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జూపల్లి వివరించారు.

**- అసలేం జరిగింది**

నగరంలోని కూకట్పల్లిలో పలు కల్లుకాంపౌండ్లలో ఆదివారం ఉదయం పలువురు కల్లు సేవించారు. ఆరోజు బాగానే ఉన్నప్పటికీ సోమవారం ఉదయం నుంచి క్రమంగా బీపీలో హెచ్చుతగ్గులు, స్పృహకోల్పోవడం, విరోచనాలు, వాంతులతో అచేతనంగా మారి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. వచ్చిన వారంతా కల్లు సేవించడంతోనే అస్వస్థతకు గురైనట్లుగా తెలుసుకున్న ఆసుపత్రి సిబ్బంది దీనిపై పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, వైద్య ఆరోగ్య సిబ్బంది హాస్పిటల్కు చేరుకుని విచారణ చేపట్టారు. బాధితులంతా హైదర్‌నగర్, ఎల్లమ్మ బండ, తదితర ప్రాంతాలకు చెందినవారని అధికారులు గుర్తించారు.

# గ్రామంలో ఖర్చు చేసిన నిధులపై పూర్తి సమాచారం ఇవ్వండి..

**పోతారం గ్రామపంచాయతీలో గోల్మాల్ జరిగినట్టుగా..**



మంథని ( ప్రశ్న న్యూస్) మండలంలోని పోతారం గ్రామంలో 2018 నుండి 2025 జూన్ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధుల నుండి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల, చేసిన ఖర్చుల వివరాలు తెలుపుతూ పూర్తి వివరాలు అందించాలని కారంగుల సురేష్ సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామ కార్యదర్శికి దరఖాస్తు చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా తనకు పూర్తి వివరాలతో కూడిన సమాచారం ఇవ్వాలని బుధవారం పోతారం గ్రామ కార్యదర్శికి దరఖాస్తు సమర్పించారు. 2018 నుండి 2025 జూన్ వరకు ప్రతి సంవత్సరం గ్రామంలో ఏఏ అభివృద్ధి పనులు చేపట్టారు వాటికి సంబంధించిన ఖర్చులతో పాటు పూర్తి సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు.

# వెనుకబడిన వేములవాడ పట్టణ అభివృద్ధే లక్ష్యం

- రూ.54 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్
- క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పనులు పరిశీలన
- గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వెనుకబడిన వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకురావడమే తన ప్రాధాన్య లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 19, 20, 21, 22 వార్డుల్లో రూ.54 లక్షల వ్యయంతో చేపట్టిన సైడ్ డ్రైన్లు,సీసీ రోడ్లు,కల్వర్టుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మౌళిక వసతుల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, గుడి చెరువు,మూలవాగులో మురుగు నీరు కలవకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి తనకు పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు.గత ప్రభుత్వం వంద కోట్ల రూపాయలు ఇస్తామన్న వాగ్దానం నెరవేర్చకపోవడంపై విమర్శలు గుప్పించారు.

**"తండ్రి కొడుకుల పాలన ప్రజా సేవా కాదిది"**

గతంలో తండ్రి–కొడుకులు ఎమ్మెల్యే పదవిని ప్రజల కోసం కాకుండా తమ హోదా కోసం ఉపయోగించారని విమర్శించారు. ఎన్నికల సమయంలో రాజకీయాలుంటాయని, కానీ అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిపై ప్రజల సలహాలు, సూచనలను స్వీకరిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

**పాత పథకాల కొనసాగింపుతో పాటు కొత్త పథకాలు**

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రద్దు చేయకుండా కొనసాగిస్తున్నామని, అలాగే కొత్త పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఉచిత మహిళా బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, కొత్త రేషన్ కార్డులు, ఇండిరమ్మ ఇళ్ల మంజూరుతో పేదలకు న్యాయం జరిగిందని వివరించారు.

**ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన**

సుభాష్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఇండిరమ్మ ఇళ్ల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రభుత్వ విప్,అనంతరం లబ్ధిదారులతో మాట్లాడగా తమకు ప్రభుత్వం కల నెరవేర్చిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేయగా, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని ప్రజలను కోరారు. వేములవాడ పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# నరేంద్ర మోడీ సర్కార్ లేబర్ కోడ్లను రద్దు చేయాలి..

**రేవంత్ సర్కార్ రెడ్డి జీవో నెంబర్ 282 ను వెనక్కి తీసుకోవాలి.**

**బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి..**



మంథని ( ప్రశ్న న్యూస్) దేశవాప్త సమ్మెకు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు మంథనిలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కదం తొక్కిన కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి రాజ్యాంగ విరుద్ధంగా అప్రజా స్వామ్యంగా కార్మికులకు ఉరితాళ్లుగా మారిన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని అన్నారు. ఈ లేబర్ కోడ్లు అమలయితే కార్మికులు కట్టు బానిసలుగా మారుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం భాగస్వామ్యం అవుతూ ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటల పని దినాలుగా మార్చుతూ జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వెంటనే నరేంద్ర మోడీ సర్కార్ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 282ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రభుత్వాలు దిగచ్చేవరకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావురవి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాజ్ కుమార్ నాయకులు చిప్పకుర్తి చందు ఎడ్ల పెల్లి రాజయ్య సుగుణ కనకలక్ష్మి సునీత మల్లీశ్వరి రాజేశ్వరి జ్యోతి కొమురయ్య రవి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సుభాష్‌నగర్ గల్లీ మైసమ్మ బోనాల పండుగ

**- బీఆర్ఎస్ నేతల ఆత్మీయ సందర్శన-సన్మానం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని సుభాష్‌నగర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించిన గల్లీ మైసమ్మ బోనాల పండుగ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖ నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు, పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి,మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థం రాజు, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, నిమ్మశెట్టి విజయ్,గోలి మహేష్,ముద్రకోల వెంకన్న, సిరిగిరి చందు, కొండ నర్సయ్య, నీలం శేఖర్, మాజీ కో–ఆప్షన్ సభ్యులు నీరటి మల్లేశం, అలాగే నరాల దేవేందర్, నవీన్, గణేష్, సందీప్, శశి, మహేష్, విజయ్ యాదవ్ ,రఘు, ప్రమోద్ తదితర యువకులు సైతం సందర్శనలో భాగమయ్యారు.అనంతరం బోనాల పండుగ నిర్వాహకులు వీరికి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఆలయ పరిసరాలలో భక్తుల కోలాహలంతో పండుగ వాతావరణం నెలకొంది.

# ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



వాజేడు (ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా వాజేడు మండలంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) 54వ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు వాజేడు ఎస్సి హాస్టల్లోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి సీతక్క నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తమ సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన తెలిపారు ఈ వేడుకల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి సీతక్క కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు నాగారం మాజీ సర్పంచ్ తలడి ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే కాజావలి ఎస్కే షబ్బీర్ పాషా అనుముల సంజీవ్ చెన్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు గర్దాస్ ప్రసాద్‌కు ఘన నివాళి

**- ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి**

**- జర్నలిస్టుల డిమాండ్**



సిరిసిల్ల/వేములవాడ,(ప్రశ్న న్యూస్) ఇటీవల గుండెపోటు తో ఆకస్మిక మరణం పొందిన టీవీ 9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్‌కు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులు (టియుడబ్ల్యూజే), టెంజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జర్నలిస్టులు, మీడియా ప్రముఖులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వర్గీయ జర్నలిస్టు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనం పాటిస్తూ ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రసంగించిన టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా,టెంజు జిల్లా అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్ మాట్లాడుతూ "గర్దాస్ ప్రసాద్ అకాల మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటు. పేదరికంతో పోరాడుతూ నిజాయితీగా పనిచేసిన వ్యక్తి," అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రసాద్ కుటుంబానికి జర్నలిస్టుల సంఘం అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందించాలని, డబుల్ బెడ్‌రూమ్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. మీడియా అకాడమీ పక్షాన సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి సామల గట్టు, మహమ్మద్ అజీమ్, సీనియర్ జర్నలిస్టులు రాపల్లి సంతోష్, సుకుమార్, పర్కల ప్రవీణ్, కలీం, గంగాధర్, తంగళ్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**బీసీ సెల్ నాయకుడు గోటికారి కిషన్ జి..**



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ కమిషనర్ వెంకన్నను మంథని డివిజన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు శాలువాతో సన్మానించి సత్కరించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకన్నను కాంగ్రెస్ పార్టీ డివిజన్ సెల్ అధ్యక్షులు గోటికారి కిషన్ జి ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు భీముని లింగయ్య గౌడ్, వంగల తిరుమలేష్, బూడిద తిరుపతి, సిరికొండ నాగయ్య, పూసాల బాలాజీ, కొమురోజు వేణు, ములుగోజు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్ల అనుగ్రహంతో అందరూ సుభిక్షంగా ఉండాలి

**- టాక్సీ ఓనర్స్,డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వహించడం అభినందనీయం**

**- బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం బాధ్యులు : చల్మెడ లక్ష్మీనరసింహారావు**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణ టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ, మైసమ్మ అమ్మవార్లకు ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ మహోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ ఏటా టాక్సీ ఓనర్స్, డ్రైవర్ అసోసియేషన్ వారు భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వారి కుటుంబాలు, జీవనోపాధితో సుఖశాంతులతో ఉండాలని అమ్మవార్లను ప్రార్థించామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్లు రామతీర్థపు రాజు, గజానంద రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, జోగిని శంకర్, ముద్రకోల వెంకటేశం, నాయకులు నరాల దేవేందర్, నీలం శేఖర్, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, వాసాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మల్లేశం, సుంకపాక రాజు, రాజేందర్, గోస్కుల రవి, మాడిశెట్టి కృపాల్, మంతె సందీప్, రాకేష్, బియ్యాల ప్రమోద్, డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు వాసాల మధుసూదన్, ఉపాధ్యక్షులు వెంకటేష్,తదితర సభ్యులు పాల్గొన్నారు.

# జామా మసీదు అభివృద్ధికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హామీ

**- ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో విప్ ఆదికి ఘన సన్మానం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలో ఉన్న పురాతన జామా మసీద్‌ను బుధవారం సందర్శించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ముస్లిం సంఘం ఘన స్వాగతం తెలిపింది. మసీదు అభివృద్ధిపై కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేయగా, ఎమ్మెల్యే స్పందించి పునర్నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మసీదు కమిటీ అధ్యక్షులు నవాబ్ ఖాన్,ముస్లిం కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అక్రం నేతృత్వంలో సభ్యులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మసీదు పునర్నిర్మాణానికి అవసరమైన నిధుల విషయంలో వెంటనే చర్యలకు దిగిన ఆయన, వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను ఫోన్‌లో సంప్రదించారు. మైనార్టీ శాఖ మంత్రితో చర్చించి నిధుల మంజూరుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం సీనియర్ నాయకులు అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్కె సాబిర్, ముస్లిం కమిటీ సభ్యులు ఎస్‌డీ షబ్బీర్, మోసిన్, నాసిర్, యూసుఫ్, షరీఫ్, రహూఫ్ ఖాన్, షరీఫ్ బాబా ,కైఫ్ ,సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి బాధితులకు ఒక ఆర్థిక భరోసా

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు : కోరెపు నరేష్**

**- మల్కాపూర్ లో లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండలంలోని మల్కాపూర్ గ్రామంలో బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు అదే గ్రామానికి చెందిన కోరెపు రమేష్ అనే లబ్ధిదారుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మల్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కోరెపు నరేష్ చేతులమీదుగా రూ.30 వేలు విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితులకు ఒక ఆర్థిక భరోసా అని,ప్రజా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో తడగొండ మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి నజీర్, నాయకులు గడ్డమీది ప్రశాంత్, కొండ మల్లయ్య, ఓరుగంటి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీటవేస్తోంది

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు : కొలుపుల ప్రవీణ్**

**- బూరుగుపల్లి లో లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ**



బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు అదే గ్రామానికి చెందిన భద్రకంటి సంపూర్ణ-గంగరాజు అనే లబ్ధిదారుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుపుల ప్రవీణ్ చేతులమీదుగా రూ.22 వేలు విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు ఒక ఆర్థిక భరోసా అని అన్నారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లెపల్లి శంకర్ ఉన్నారు.

## వేములవాడ ఏరియా హాస్పిటల్‌లో

# అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ తిప్పాపూర్‌లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో బుధవారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేములవాడ అగ్నిమాపక శాఖ అధికారి ఎన్. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆసుపత్రి సిబ్బందికి అగ్నిప్రమాదాలు, గ్యాస్ లీకేజీ వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అప్రమత్త చర్యలపై వివరంగా అవగాహన కల్పించారు.





### ప్రమాదం జరిగినపుడు వెంటనే తీసుకోవాల్సిన చర్యలు

అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, ఫైర్ సిబ్బంది అత్యల్ప సమయంలోనే ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేస్తారని తెలిపారు. ప్రజలను వెంటనే ఖాళీ చేయించటం, విద్యుత్ సరఫరా నిలిపివేయడం, గ్యాస్ సిలిండర్లను సురక్షితంగా తొలగించడం వంటి చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమన్నారు.

### గ్యాస్ లీకేజ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

గ్యాస్ లీకేజ్ సంభవించినప్పుడు వెంటనే తలుపులు, కిటికీలను తెరిచి గాలి ప్రవాహం కల్పించాలని సూచించారు. ఎలక్ట్రిక్ స్విచ్‌లను తాకకుండా, ప్రజలను ఆ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.

### గాయపడిన వారి తరలింపు

ప్రమాదంలో గాయపడినవారిని 108 అంబులెన్స్ సిబ్బంది సహకారంతో వెంటనే ఆసుపత్రికి తరలించాల్సిందిగా సూచించారు. ప్రతి ఒక్కరూ ఈ విధమైన పరిస్థితుల్లో చురుకుగా స్పందించాలని పిలుపునిచ్చారు.

ఈ అవగాహన కార్యక్రమంలో

ఫైర్ ఆఫీసర్ ఎన్. అనిల్ కుమార్,లీడింగ్ ఫైర్ మెన్ బి. రాజేంద్ర ప్రసాద్, డ్రైవర్ ఆపరేటర్ చంద్రశేఖర్,ఫైర్ మెన్‌లు శంకర్, శేఖర్, ఉపేందర్, మహేష్, ప్రేమ్ చంద్ర్,ఆసుపత్రి అత్యవసర వైద్య సిబ్బంది,ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ పెంచలయ్య,108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో రొట్టెల పండగ



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) పట్టణంలోని స్వర్ణముఖి నది తీరంలో వెలసిన జుంలేషా పీర్ దర్గా ను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి దర్శించుకున్నారు.అనంతరం దర్గాలో రొట్టెల పండగ కారిక్రమం లో పాల్గొన్నారు. నెల్లూరు తర్వాత శ్రీకాళహస్తి దర్గా మిట్టలో రొట్టెల పండగ నిర్వహించడం ఆనవాయితీ. దర్గా ఉరుసు కమిటీ నిర్వాహకుల సారథ్యంలో ఈ వేడుకలు జరిపారు. తొలుత ఇమామ్ హుస్సేన్ పీర్ల జెండా వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మహిళలు రొట్టెలు వదులుకునేందుకు వీలుగా చిన్నపాటి కుంట ఏర్పాటు చేసి అందులో రొట్టెలు వదులుకునే విధంగా ఏర్పాట్లు చేపట్టారు. మత సామరస్యానికి ప్రతీకగా అందరూ వేడుకల్లో పాల్గొన్నారు.

## సుపరి పాలలో తొలి అడుగు

## ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రేణిగుంట పట్టణం నందు అనాసంపల్లి రోడ్డు పాంచాలి నగర్ నుండి మన ప్రియతమ నాయకులు శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి అయినటువంటి బొజ్జల రిషితా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి కరపత్రం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్లు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలాంటి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారన్నారు. ఈ పథకాలన్నీ ప్రజలకు అందుతున్నాయా లేదా అని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ప్రజలు కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నిటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ప్రభుత్వంలో తన మన బేధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుకున్నాయన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాకు వేద వ్యాస్ బాసర జిల్లాగా పేరు పెట్టండి

**తెలంగాణ ప్రభుత్వానికి గంగపుత్రుల విజ్ఞప్తి**

**తొలి గురువుగా కీర్తి పొందిన వ్యాస మహర్షి**





బాసర ( ప్రశ్న న్యూస్ ) మహాభారత గ్రంథాన్ని రచించిన ,వేదాలను లిఖించిన తొలి గురువు వేద వ్యాస మహర్షి జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా పేరును వేద వ్యాస్ బాసర జిల్లా , వేద వ్యాస్ నిర్మల్ జిల్లాగా నామకరణం చేయాలని మత్స్యకారులు , గంగపుత్రులు కోరుతున్నారు. మత్స్య గంధి సత్యవతి , పరాశర మహర్షి దంపతుల కుమారుడే వేదాలను నాలుగు భాగాలుగా రచించి మహా ఋషిగా కీర్తి గడించారని ప్రతీతి. ద్వైపాయనుడు అంటే వ్యాసుడు అని అర్థం. ఆయనను కృష్ణ ద్వైపాయనుడు అని కూడా అంటారు. ఆయన వేదాలను నాలుగు భాగాలుగా విభజించాడు కాబట్టి ఆయనను వేదవ్యాసుడు అని కూడా అంటారు. మహాభారతం రచయితగా ప్రసిద్ధి చెందిన వేద వ్యాసుడు బెస్త కులంలో జన్మించినందున , నిర్మల్ జిల్లాకు ఆయన పేరు పెట్టాలని , ఇది తమ చిరకాల కోరిక అని మత్స్యకారులు తెలిపారు.

# ఆకస్మిక తనిఖీలు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా స్కూల్లు కాలేజీలకు సమీపంలో ఉన్న షాపులలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు శ్రీ కాళహస్తిలో పోలీసు వారు ఈగల్ టీంలు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్. ఉత్తర్వుల ప్రకారం శ్రీకాళహస్తిలో డి.ఎస్.పి ఆదేశాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని స్కూళ్లు మరియు కాలేజీలకు 100 గజాల సమీప దూరంలో ఉన్న షాపులు, దుకాణాలలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాల అమ్మకాలపై, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతి దుకాణంలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా జిల్లాలోని అన్ని స్కూళ్ళు మరియు కాలేజీల సమీపంలో గల షాపుల్లో తనిఖీలు నిర్వహించి అనుమతులకు వ్యతిరేకంగా విక్రయాలు నిర్వహిస్తున్న పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలను ప్రకారం నమోదు చేయడం జరిగింది. వన్ టౌన్ సిఐ గోపి మాట్లాడుతూ యువతను పాడు చేసే మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్న, అక్రమంగా వాటిని విక్రయాలు జరిపిన ఏ మాత్రం ఉపేక్షించేది లేదని, అటువంటి షాపు యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా జోనల్ డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఈగల్ టీం అధికారులు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**పేట్ బషీరాబాద్ ఎస్ఐ ప్రవీణ్**

**పోలీస్ టీంపై ప్రెస్ క్లబ్ టీం 11 పరుగుల తేడాతో గెలుపు**




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేట్ బషీరాబాద్ ఎస్ఐ ప్రవీణ్ అన్నారు. బుధవారం నూతన్ కల్ గ్రామ పరిధిలోని జెఎస్ఆర్ క్రికెట్ గ్రౌండ్ లో గుండ్లపోచంపల్లి టీ20 పేరుతో నిర్వహించిన క్రీడా పోటీలను ఎస్ఐ ప్రవీణ్ ప్రారంభించారు. మొదటి రోజు మేడ్చల్ ప్రెస్ క్లబ్ టీం, పేట్ బషీరాబాద్ పోలీస్ టీంలు తలపడ్డాయి. మొదట టాస్ గెలిచిన ప్రెస్ క్లబ్ టీం బ్యాటింగ్ ఎంచుకొని 16 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేయగా తరువాత బ్యాటింగ్ కు దిగిన పోలీస్ టీం లక్ష్య చేదనలో 16 ఓవర్లకు 127 పరుగులు చేసింది. దీంతో పోలీస్ టీంపై ప్రెస్ క్లబ్ టీం 11 పరుగుల తేడాతో గెలుపొందింది. ప్రెస్ క్లబ్ టీంలో సురేష్ బ్యాటింగ్ లో 103 పరుగులతో నాట్ ఔట్ గా నిలిచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు.

## మైనంపల్లిని కలిసిన బోయిన్ పల్లి కమిటీ

**- రాగిరి ఆనంద్ బాబు**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ చైర్మన్ నేతృత్వంలో మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మైనంపల్లి హనుమంతు రావుని కలిసిన కమిటీ.బోయిన్ పల్లి మార్కెట్లో నెలకొన్న మౌళిక సమస్యల పై చర్చించారు.నిధులు లేక అయోమయంలో మార్కెట్ అభివృద్ధి ఆమడ దూరంలో ఉందన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఫోన్ చేసిన మైనంపల్లి హనుమంతు రావు వీలైనంత వరకు బోయిన్ పల్లి మార్కెట్ కి చెందిన పనులను చేస్తే బాగుంటుందని ఆయన మంత్రిని కోరినట్లు సమాచారం . ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ వైస్ చైర్మన్ దేవేందర్, సభ్యులు అస్లం, ఆకాష్ రెడ్డి, దుర్గేష్ గౌడ్, నల్లోల రాజేందర్, డిసి ప్రభాకర్, రాము, మహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి పరీక్షలు చేయించుకున్నారు బొజ్జల రిషితా రెడ్డి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) బొజ్జల రిషితా రెడ్డి ఈ రోజు శ్రీకాళహస్తి టౌన్ లోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించుకున్నారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవల పట్ల విస్తృత ప్రచారం కల్పించాలి. ప్రజల్లో ఒక నమ్మకం తీసుకురావాలి అనే సదుద్దేశంతో ముందడుగు వేయడం అభినందనీయం. తాను తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత నమ్మకం,నైతిక ధైర్యం పెరిగే అవకాశం ఉంది ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటివి అన్నీ చేస్తుంటారు చాలా బాగుంటది అని కంటి చూపు బాధపడేవారు కంటి పరీక్షలు బాగుంటుందని ప్రభుత్వాసుపత్రిలో జరుగుతుందా అని ప్రజలు తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని అనుకుంటున్నారు అందుకే ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి పరీక్షలు చేయించుకున్నారు బొజ్జల రిషితా రెడ్డి.

## తాగొచ్చి వేధిస్తున్నాడని భర్తనే మట్టు పెట్టిన ఇల్లాలు

**రాజేంద్రనగర్ వట్టేపల్లిలో ఘటన**




రాజేంద్రనగర్(ప్రశ్న న్యూస్) తాగొచ్చి వేధిస్తున్నాడని బర్తడే మట్టి పెట్టింది ఓ ఇల్లాలు పని పాట లేకుండా ప్రతిరోజు మద్యం తాగి వేధిస్తున్నాడని భార్య తన భర్తను హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా మైలార్దేవులపల్లి పిఎస్ పరిధిలోని వట్టేపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే వడ్డేపల్లి గ్రామానికి చెందిన షేక్ మహ్మద్ షేక్ ఫరీదా దంపతులు వీరికి ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు. షేక్ మమ్మద్ పనీపాటా లేకుండా రోజు తాగి పని పాట లేకుండా తిరుగుతూ వేధిస్తున్నాడంతో బుధవారం ఉదయం ఇంటి ముందు కూర్చున్న తన భర్తను రాయితో కొట్టడంతో తన భర్త అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**- తోలుపునూరి కృష్ణ గౌడ్**

**- రాజకీయంగా ఆర్థికంగా గౌడ కులుస్తులు అభివృద్ధి చెందాలి**



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) అంబర్ పేట్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తోలుపునూరి కృష్ణగౌడ్ ఏడుపాయల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోలుపునూరి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని , వర్షాలు సకాలంలో సజావుగా కురవాలని అమ్మవారి కోరుకున్నట్లు తెలిపారు. గౌడ సంఘం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. గౌడ్ లు రాజకీయంగా రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, హరి గౌడ్, జెన్నీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలు పునరుద్ధరించండి




ఎస్.ఆర్.నగర్(ప్రశ్న న్యూస్) దేశ వ్యాప్తంగా నేడు (బుదవారం) జరుగుతున్న అఖిల భారత సార్వత్రిక సమ్మెకు మద్దతుగా రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో ఏఐటియూసి అనుబంద సంఘమైన తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎచ్-1725) ఆధ్వర్యంలో సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్



యూనియన్, ఎస్.టి.డి.సి, డి.టి.సి.ఓ. బ్రాంచ్ అధ్యక్షులు సంతోజు రవికుమార్ మాట్లాడుతు దేశ ప్రగతికి కార్మికులే వెన్నెముక అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ వ్యతిరేక ధోరణిపై అన్ని ట్రేడ్ యూనియన్ల పిలుపుతో దేశవ్యాప్తంగ నేడు సార్వత్రిక సమ్మె జరుగుతుందని తెలిపారు. కార్మిక హక్కులను కాలరాసి, కొత్త చట్టాలతో కార్మికుల నడ్డివిరిచి అణచివేసే ధోరణిని తీవ్రంగా ఎండగట్టారు. సార్వత్రిక సమ్మెకు దారితీసిన అంశాలను వివరిస్తు కార్మిక చట్టాలను పునరుద్ధరించి, వీటి స్థానంలో కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటికరణ ఆపాలని డిమాండ్ చేసారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, ఫిక్స్ డ్ టర్మ్, అప్రెంటీస్, థర్డ్ పార్టీ కార్మికుల సర్వీస్ లను వెంటనే క్రమబద్ధికరించాలని కోరారు. కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను పునరుద్దరించాలని కోరారు. అలాగే వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దత్తు ధర చట్టం తేవాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు వర్ధింపచేసి 200 రోజుల పనితో రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు. సంఘటిత, అసంఘటిత కార్మికులందరికి నెలకు 9వేలు ఫించన్ ఇవ్వాలని, 8 గంటల పనినే కొనసాగించాలని ఈ సందర్భంగ కోరారు. ఉద్యోగులంతా కలిసి కట్టుగా ఉంటే ఎన్ని రకాలుగా అణచివేతలు ఎదురైనను ధీటుగా ఎదుర్కోవచ్చని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ అలీ, ఖాదర్, యాసీన్, హారిక, రాధిక, అనూరాధ, యస్.సుధాకర్, ప్రదీప్, రవి, సాయి, జ్యోతి, అక్బరీబేగం, జ్ఞానేశ్వరి, రాణిబాయి, పురుషోత్తం, ప్రేమ్, గంగాధర్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బీ శాఖపై

# మంత్రి కోమటిరెడ్డి సమీక్ష

**సెక్రటేరియట్** సెక్రటేరియట్ లో రోడ్లు భవనాలు శాఖ పై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి 65 రోడ్డు పనుల పురోగతి పై అధికారులను ఆరా తీసారు. మదీనాగూడ నుండి సంగారెడ్డి వరకు 6లేన్ల రహదారి విస్తరణ పనుల పురోగతి, హ్యామ్ రోడ్ల ప్యాకేజీ ల పై చర్చ జరిగింది. ఈ సమీక్షలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్,ఔఊ అధికారులు, ఆర్ అండ్ బి ఈఎన్సి జయ భారతి,సి.ఈ లు, ఎస్.ఈ ధర్మారెడ్డి,పలువురు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా రహదారుల

# అభివృద్ధికి రూ.866 కోట్లు : యార్లగడ్డ

**గన్నవరం :** గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అద్వాన్నంగా మారిన రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ.866 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా గన్నవరం మండలం గోపవరపు గూడెం, కట్టుబడిపాలెం, ముదిరాజుపాలెం గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని, గన్నవరం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని ప్రజలకు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల అమలుతీరును లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. స్థానికుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తాము అధికారం చేపట్టే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా రహదారులన్నీ చిద్రమై గుంటలుగా మారడంతో పాటు కొన్నిచోట్ల చేపల చెరువులను తలపించే రీతిలో ఉన్నాయని, ఈ అద్వాన్న రహదారులతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతులకు, పూర్తిగా దెబ్బతిన్న వాటిని పునర్నిర్మించేందుకు రూ.866 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ. 20.76 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా ఇప్పటికే తల్లులు ఖాతాలో నిధులు జమ అయినట్లు గుర్తు చేశారు. అవినీతి అక్రమాలకు నెలవు గా మారిన రాష్ట్రంలో వాటిని పారదోలి సుపరిపాలన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గన్నవరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు కోసం రూ. 641 కోట్లు నిధులు వెచ్చించినట్లు యార్లగడ్డ తెలిపారు. రైతుబిడ్డగా రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు సొంత నిధులతో మోటార్లు కొనుగోలు చేసి ఇచ్చానని గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని గన్నవరాన్ని రాష్ట్రంలోని నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని యార్లగడ్డ కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గూడపాటి తులసి మోహన్, టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం గ్రామ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ పల్లగాని రాంబాబు, మాజీ సర్పంచ్ వెంకట రత్నం, వేమూరి రవి, నల్లూరి కోటయ్య, భానుమూరి భాను ప్రకాష్, మేడేపల్లి రమ, గూడవల్లి నరసయ్య, పరుచూరి నరేష్ , తుల్లిమిల్లి ఝాన్సీ జనసేన నాయకులు, చిమట రవి వర్మ, స్వామి , బిజెపి నాయకులు, చిగురుపాటి కుమారస్వామి, నాదెండ్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు.....

# మండలానికి ఐదు ఎంపీటీసీలు ఉండాల్సిందే


**!హైదరాబాద్** పంచాయతీల పునర్వ్యవస్థీకరణ ఎంపీటీసీ డీలిమిటేషన్ షెడ్యూల్ జారీరాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల పునర్వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ ఎంపీటీసీ డీలిమిటేషన్ కు సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేసింది.ఈ మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల డైరెక్టర్ సృజన. కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సూచనలతో కూడిన సర్క్యులర్ ను జారీ చేశారు. కొన్ని గ్రామ పంచాయతీలు సమీప మున్సిపాలిటీలో విలీనం కావడం, ఇతర పంచాయతీలలో కలపడంతో ఈ పునర్వ్యవస్థీకరణ అవసరమైంది. తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ, చట్టం ప్రతీ మండల ప్రజా పరిషత్‌లో కనీసం ఐదు ఎంపీటీసీలు ఉండాలని చెబుతోంది. ఇందులో భాగంగా ప్రభావిత ఎంపీటీసీలను కొత్త ఎంపీటీసీలుగా క్రమబద్ధీకరించడం లేదా సమీపంలోని ఎంపీటీసీలలో విలీనం చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.ఎంపీటీసీ డీలిమిటేషన్ షెడ్యూల్‌ముసాయిదా ప్రచురణ: 8.07.2025అభ్యంతరాల స్వీకరణ:8.07.2025 నుంచి 9.07.2025అభ్యంతరాల పరిష్కారం:10.07.2025 నుంచి 11.07.2025తుది ప్రచురణ: 12.07.2025

## ఆరిమేనిపాడు గ్రామానికి అండగా నిలిచిన

# "ప్రజా ప్రశ్న" తెలుగుజాతీయ దినపత్రిక

- ఆరిమేనిపాడు క్వారీ అనుమతి రద్దు
- మైనింగ్ షరతులు పాటించకపోవడంతో చర్యలు
- ఆరిమేను పాడు గ్రామానికి అండగా నిలిచిన ప్రజా ప్రశ్న తెలుగుజాతీయ దినపత్రిక
- వరుస కథనాలతో స్పందించి నిలుపుదల చేసిన అధికారులు



ANDHRA PRADESH POLLUTION CONTROL BOARD
Paryavaran Bhavan, APIIC Colony Road, Gurunanak Colony, Autonagar, Vijayawada- 520007
Phone. No.0866-2463200, Website : https://pcb.ap.gov.in/

Order No. 872/APPCB/HO/ECS/TPT/2025- Date:26-04-2025.

STOP MINING ORDER

Sub:APPCB – HO - ECS - M/s. Vishanth Infra Engineers Pvt. Ltd., (10.926 Ha) Road Metal & Gravel mine located at Sy. No. 65 of Armenipadu Village, Ozili Mandal, Tirupati District – Complaints received on severe pollution due to mining activity – Operating the mine without implementing requisite pollution control measures – Non compliance of CTO conditions - STOP MINING ORDER - ISSUED - Reg.

Ref:
1. EC Order No. SEIAA/AP/MIN/NLR/11/2020.2329/211 20 & 206.15, dt. 27.02.2023.
2. CTE order No. CTR-2086/PCB/ZOK/CTE/2023, Dt. 25.05.2023.
3. CTO Order No. TPT-171/APPCB/ZO-TPT/CTO/2025-654, Dt. 04.01.2025.
4. Complaint received from villagers of Armenipadu on 19.02.2025.
5. RO, Tirupati issued Show Cause Notice No. T-402/APPCB/RO-TPT/2025, Dt:01.03.2025.
6. RO, Tirupathi report dt. 01.03.2025.
7. Monitoring (TF) Committee meeting held on 04.04.2025.

WHEREAS you are operating a unit in the name of M/s. Vishanth Infra Engineers Pvt. Ltd., at Sy. No. 65 of Armenipadu Village, Ozili Mandal, Tirupati District, Andhra Pradesh in an extent of 10.926 Ha., and engaged in Road Metal and Granite Mining Activity.

WHEREAS the SEIAA, AP vide ref. 1st cited, issued Environmental Clearance to M/s. Vishanth Infra Engineers Pvt. Ltd., at Sy. No. 65 of Armenipadu Village, Ozili Mandal, Tirupati District for mining of Road Metal of 1,63,150 m³/annum and Gravel of 53,411 m³/annum over an extent of 10.926 Ha.

WHEREAS the APPCB vide ref. 2nd cited issued Consent for Establishment (CTE) to M/s. Vishanth Infra Engineers Pvt. Ltd., at Sy. No. 65 of Armenipadu Village, Ozili Mandal, Tirupati District vide Order dt. 25.05.2023 for Mining of Road metal & Gravel.

WHEREAS the APPCB vide ref. 3rd cited issued Consent to Operate (CTO) to your mining unit vide Order dt. 04.01.2025 for Mining of Road metal of 1,63,150 m³/annum and Gravel of 53,411 m³/annum over an extent of 10.926 Ha., for the period up to 31.03.2025.

WHEREAS vide ref. 4th cited, the RO, Tirupati received complaints from villagers of Armenipadu Village, Ozili Mandal, Tirupati District, against your mining unit for causing pollution problems in the surroundings and also causing agricultural losses.

**ఓజిలి (ప్రశ్న న్యూస్)** ఆరిమేనిపాడు గ్రామానికి "ప్రజా ప్రశ్న" తెలుగుజాతీయ దినపత్రిక అండగా నిలిచింది. క్వారీపై వరుస కథనాలు ప్రచురించి అటుప్రజలకు గ్రామానికి రైతులకు, అండగా నిలిచింది. ఒక పూర్తి వివరాల్లోకి వెళితే ఓజిలి మండలం ఆరిమేనిపాడులో గత కొన్ని నెలలుగా క్వారీ అనుమ తులను రద్దు చేయాలని గ్రామ ప్రజలు పలు పెరగని పోరాటం చేశారు. ఎంతోమందిని అధికారులను కలిశారు ప్రజా ప్రతినిధులను కలిశారు నేతలను కలిశారు ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు. జై తరుణంలో ప్రజా ప్రశ్న తెలుగుజాతీయ దినపత్రిక యాజమాన్యాన్ని సంప్రదించింది. "ప్రజా ప్రశ్న" తెలుగుజాతీయ దినపత్రిక వరుస కథనాలు ప్రచురించి.ఆరిమేనిపాడు గ్రామ ప్రజలకు అండగా నిలిచింది.ఆరిమేనిపాడు వారి అనుమతులను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) నిర్ణయం తీసుకుంది. తక్షణమే క్వారీని నిలుపుదల చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామానికి చెందిన కొండగుట్ట సర్వేనెంబరు 65లో 10.926 హెక్టార్ల భూమిని గతంలో క్వారీ కోసం విశాంత్ ఇన్ ఫ్రా ఇంజనీరింగ్ కు అధికారులు లీజు కింద మంజూరు చేశారు. లీజు అగ్రిమెంటు, పీసీబీ నిబంధనల షరతుల మేరకు గ్రావెల్ తరలించాలి. కానీ, నిర్వాహకులు షరతులు ఉల్లంఘించినట్లు పీసీబీ అధికారులు నిర్ధారించి మైనింగ్ అనుమతులను రద్దు చేశారు.

### - క్వారీ నిలుపుదల కోసం గ్రామస్తులు అలుపులేని పోరాటం

ఆరిమేను పాడు గ్రామంలోని కొండగుట్టలో గ్రావెల్ క్వారీకి అధికారులు అనుమతి ఇవ్వడంతో ఆరిమేనిపాడు గ్రామస్థులు కొన్ని నెలల నుంచి అలుపు లేని పోరాటం చేపట్టారు. ఎన్నో కేసులకు ఎదుర్కొన్నారు. ఎన్నో అవమానాలు పడ్డారు. గ్రామం బాగు కోసం క్వారీకి అనుమతిచ్చిన ప్రాంతం గ్రామంలోని పశు వుల మేతకు, నీటి వనరులకు కేంద్రంగా ఉంది. దీంతో ఇక్కడనుంచి గ్రావెల్ తరలింపుతో తమకు సమస్య ఎదురవు తుందంటూ ఆందోళనకు దిగారు. ఎంతోమంది అధికారులను కలిశారు., ప్రజాప్రతితులను కలిశారు,మైనింగ్ శాఖ అనుమతులు రద్దు అయితేనే సమస్యకు పరి ష్కారం. అంతవరకు క్వారీ ప్రాంతంలో ఎలాంటి ఆందోళనలు చేపట్టినా చట్టం అతిక్రమించిన వార వుతారు' అంటూ పోలీసులు, అధికారులు , గ్రామస్థులను హెచ్చరించారు. దీంతో గ్రామస్థులంతా కలిసి మైనింగ్, పీసీబీ అధికారులను ఆశ్రయించారు. ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించారు,ఇక్కడి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆ అధికారులు ఆరిమేనుపాడు క్వారీ ప్రాంతాన్ని సందర్శించారు. క్వారీ అనుమతులు పొందిన యాజమాన్యం మైనింగ్, పీసీబీ నిబంధ నలు, షరతులను అతిక్రమించినట్లు గుర్తించారు. ఈ మేరకు నివేదికలు ఇవ్వడంతో అనుమతులు రద్దు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

### ఆరిమేను పాడు గ్రామానికి అండగా "ప్రజా ప్రశ్న" తెలుగుజాతీయ దినపత్రిక

ఆరిమేను పాడు గ్రామానికి, గ్రామ ప్రజలకు, రైతులకు "ప్రజా ప్రశ్న "తెలుగుజాతీయ దినపత్రిక అండగా నిలిచింది. వారు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామానికి జరగబోయే ప్రమాదాలను నేటి దినపత్రిక సూర్య తెలియజేసింది. ఆరిమేనిపాడు గ్రామస్థులు కొన్ని నెలల నుంచి అలుపు లేని పోరాటం చేస్తున్న గ్రామ ప్రజలకుగ్రామం బాగు కోసం క్వారీకి అనుమతిచ్చిన ప్రాంతం గ్రామంలోని పశువుల మేతకు, నీటి వనరులకు కేంద్రంగా ఉంది. దీంతో ఇక్కడనుంచి గ్రావెల్ తరలింపుతో తమకు సమస్య ఎదురవు తుందంటూ ఆందోళనకు దిగారు. ఎంతోమంది అధికారులను కలిశారు. వారికి" ప్రజా ప్రశ్న" తెలుగుజాతీయ దినపత్రిక" వారికి తోడుగా నిలబడి అండగా నిలిచి వారి అనుమతులను రద్దు చేయించే వరకు వారికి భరోసాగా నిలిచింది.

ఆరిమేనిపాడులో క్వారీ అనుమ తులను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) నిర్ణయం తీసుకుంది. తక్షణమే క్వారీని నిలుపుదల చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసి నిలుపుదల చేయడంతో మాకు అండగా నిలిచిన "ప్రజా ప్రశ్న" తెలుగుజాతీయ దినపత్రిక యాజమాన్యానికి , పాత్రికేయులకు ఆరిమేనిపాడు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇలాగే పేద ప్రజలకు అండగా ఉండాలని వారు కోరారు. ఇలాగే నిష్పక్షపాతంగా నిజాయితీగా వార్త కథనాలు నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్నలను పొంది ఉన్నత శిఖరాలకు ఎదగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

# మలబద్ధకం వదిలించే 5 వెజిటబుల్స్ ఇవే

## - ఆహారంలో ఫైబర్ లోపమే జీర్ణ సమస్యలకు ప్రధాన కారణం



ఆధునిక జీవనశైలిలో చాలామంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మలబద్ధకం ఒకటి. ప్రతిరోజూ ఉదయం సాఫీగా విరేచనం కాకపోవడం రోజంతా చికాకుగా, అసౌకర్యంగా అనిపించేలా చేస్తుంది. కడుపు ఉబ్బరం, తలనొప్పి, వికారం వంటి అనేక ఇతర అనారోగ్యాలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధకం సమస్యకు ప్రధాన కారణం సరైన పోషకాహారం, ముఖ్యంగా ఫైబర్ (పీచుపదార్థం) తీసుకోకపోవడమేనని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

అయితే, ఈ సమస్యకు మన వంటగదిలోనే సులభమైన పరిష్కారం ఉంది. ఫైబర్ అధికంగా ఉండే కొన్ని రకాల కూరగాయలను రోజూవారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అలాంటి ఐదు ముఖ్యమైన కూరగాయల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### -పాలకూర

పాలకూరలో ఆరోగ్య ప్రయోజనాలు అపారం. ఇందులో కరగని ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలానికి బరువును జోడించి, ప్రేగుల ద్వారా వేగంగా కదిలేలా సహాయపడుతుంది. అంతేకాకుండా, పాలకూరలో ఉండే మెగ్నీషియం అనే ఖనిజం జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించి, విరేచనాన్ని సులభతరం చేస్తుంది. పాలకూరను పచ్చిగా సలాడ్లలో, వండిన కూరగా లేదా స్మూతీలలో కలిపి తీసుకోవచ్చు.

### - క్యారెట్

సంవత్సరం పొడవునా లభించే క్యారెట్‌లో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. కరగని ఫైబర్ మలానికి బల్క్‌ను చేరిస్తే, కరిగే ఫైబర్ నీటిని పీల్చుకుని మలాన్ని మృదువుగా చేస్తుంది. దీంతో విరేచనం సులభంగా అవుతుంది. క్యారెట్లలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు మొత్తం జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడతాయి. వీటిని పచ్చిగా లేదా సూప్‌లు, సలాడ్లలో చేర్చుకోవచ్చు.

### - బ్రొకోలీ

బ్రొకోలీని ఒక 'సూపర్‌ఫుడ్'గా పరిగణిస్తారు. ఇందులో పోషకాలతో పాటు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా, ఇందులో ఉండే కరగని ఫైబర్ శరీరంలోని వ్యర్థాలను వేగంగా బయటకు పంపడంలో సహాయపడుతుంది. బ్రొకోలీ తినడం వల్ల ప్రేగులలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణక్రియకు చాలా అవసరం. బ్రొకోలీని ఆవిరిపై ఉడికించి లేదా వేయించి భోజనంలో చేర్చుకోవచ్చు.

### - చిలగడదుంప

రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చిలగడదుంపలు ఎంతో మేలు చేస్తాయి. వీటిలో కరిగే, కరగని ఫైబర్ రెండూ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మలాన్ని మృదువుగా చేసి, సాఫీగా బయటకు వెళ్లేలా చేస్తాయి. చిలగడదుంపలలో నీటిశాతం కూడా అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ హైడ్రేట్‌గా ఉంటుంది. విటమిన్లు ఎ, సి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిని ఉడికించి, కాల్చి లేదా కూరగా వండుకుని తినవచ్చు.

### - క్యాబేజీ

క్యాబేజీలో ఫైబర్, నీటిశాతం రెండూ ఎక్కువగా ఉంటాయి. ఈ రెండింటి కలయిక ప్రేగుల కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఫైబర్ మలానికి బరువు చేరిస్తే, నీటిశాతం మలాన్ని మృదువుగా ఉంచుతుంది. క్యాబేజీలోని యాంటీఆక్సిడెంట్లు జీర్ణవ్యవస్థలో వాపును తగ్గించడానికి కూడా సహాయపడతాయి. క్యాబేజీని సలాడ్లు, సూప్‌లు లేదా కూరల రూపంలో తీసుకోవడం ద్వారా ఫైబర్ లోపాన్ని అధిగమించవచ్చు.

# నయనతారకు 'చంద్రముఖి' చిక్కులు



లేడీ సూపర్ స్టార్ నయనతారకు తన పెళ్లి డాక్యుమెంటరీతో తిప్పలు తప్పడం లేదు. ఇప్పటికే ఈ డాక్యుమెంటరీపై హీరో ధనుష్ వేసిన పరువునష్టం దావా కేసు మద్రాస్ కోర్టులో విచారణ జరుగుతోంది. ఇప్పుడు చంద్రముఖి రూపంలో మరో చిక్కొచ్చి పడింది. అదే డాక్యుమెంటరీలో ఉపయోగించిన చంద్రముఖి సీన్స్ తొలగించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో డాక్యుమెంటరీ నిర్మాణ సంస్థ, నెట్ ఫ్లిక్స్ సమాధానం చెప్పాలని మద్రాస్ హైకోర్టు తాజాగా ఉత్వర్వులు ఇచ్చింది. నయనతార జీవితకథతో పాటు డైరెక్టర్ విఘ్నేష్ శివన్ తో జరిగిన పెళ్లి వేడుకపై ' నయనతార బియాండ్ ది ఫెయిరీటేల్' అనే డాక్యుమెంటరీని నెట్ ఫ్లిక్స్ తెరకెక్కించింది. నయన్ డాక్యుమెంటరీలో నానుమ్ రౌడీదాన్ సినిమా క్లిప్స్ వాడుకోవడంపై హీరో , ఈ సినిమాకి నిర్మాత అయిన ధనుష్ అభ్యంతరం తెలిపాడు. రూ.10 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని కోర్టుకెక్కాడు. ధనుష్ పిటిషన్ ను సవాల్ చేస్తూ నెట్ ఫ్లిక్స్ కూడా ఓ పిటిషన్ దాఖలు చేసింది. అయితే కోర్టు దాన్ని కొట్టేసింది. ఈ కేసు విచారణలో ఉంది. ఇప్పుడు చంద్రముఖి సిసిమాలోని కొన్ని సీన్స్ తమ అనుమతి లేకుండా ఉపయోగించారని ఏబీ ఇంటర్నేషనల్ సంస్థ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేసింది. అందుకు రూ.5 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని కోరింది. దీనిపై రెండు వారాల్లో జవాబివ్వాలని డాక్యుమెంటరీ నిర్మాణ సంస్థ డార్క్ స్టూడియో, నెట్ ఫ్లిక్స్ లకు మద్రాస్ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

# కింగ్ డమ్ కాకుండా ఇంకో కథ ఏది

జూలై 31 విడుదల కాబోతున్న కింగ్ డమ్ కోసం విజయ్ దేవరకొండ అభిమానులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. లైగర్, ఫ్యామిలీ స్టార్ వైఫల్యాల తర్వాత ఇది ఖచ్చితంగా కంబ్యాక్ అవుతుందనే నమ్మకం టీమ్ లో కనిపిస్తోంది. ఇప్పటిదాకా వచ్చిన టీజర్లు అంచనాలకు ఉపయోగపడగా ట్రైలర్ తర్వాత హైప్ నెక్స్ట్ లెవెల్ కు వెళ్ళిపోతుందని అంటున్నారు. హరిహర వీరమల్లు రిలీజయ్యాక పబ్లిసిటీ స్పీడ్ పెంచబోతున్నారు. అటుపై వారం రోజుల పాటు నాన్ స్టాప్ గా ప్రచార కార్యక్రమాలు ఊపందుకోబోతున్నాయి. ఈ సందర్భంగా ఇస్తున్న ఇంటర్వ్యూలలో రౌడీ బాయ్ పలు ఆసక్తికరమైన విషయాలు పంచుకుంటున్నాడు. కింగ్ డమ్ ప్రారంభానికి ముందు విజయ్ వద్దకు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి రెండు స్క్రిప్ట్స్ తీసుకొచ్చాడు. వాటిలో ఒకటి ఆల్రెడీ నిర్మాణంలో ఉన్న వేరే హీరో స్టోరీకి చాలా దగ్గరగా అనిపించింది. తమ సినిమానే వేగంగా పూర్తి చేసే అవకాశం ఉన్నా అది నైతికంగా కరెక్ట్ కాదని భావించి విజయ్ దేవరకొండ కింగ్ డమ్ ని ఎంచుకున్నాడు. పైగా ప్రొడక్షన్ లో ఉన్న మూవీ తాలూకు ప్రొడ్యూసర్లు తనకు దగ్గరి వారు కావడంతో ఇంకే ఆలోచన చేయలేదు. అయితే ఆ మూవీ ఏది, సదరు స్టార్ ఎవరనేది మాత్రం విజయ్ దేవరకొండ చెప్పలేదు. దీంతో ఆన్ లైన్ వేదికగా అభిమానులు తమకు తోచిన రీతిలో ఏవేవో అనాలిసిస్ లు చేసుకుంటున్నారు. ఇక్కడ గుర్తు చేసుకోవాల్సింది ఒకటుంది.

కింగ్ డమ్ కన్నా ముందు గౌతమ్ తిన్ననూరితో యువి క్రియేషన్స్ బ్యానర్ లో రామ్ చరణ్ ఒక సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. కానీ అది ముందుకు వెళ్ళలేదు. ఈలోగా గేమ్ ఛేంజర్ ప్రతిపాదన, దానికి శంకర్ దర్శకుడు కావడంతో వెంటనే పట్టాలు ఎక్కేసింది. గౌతమ్ సితార సంస్థను కలిసి విజయ్ దేవరకొండకు షిఫ్ట్ అయిపోయాడు. అయితే చరణ్ కు చెప్పింది కింగ్ డమ్ కథేనా వేరేదా అనేది ఇంకా తెలియాల్సి ఉంటుంది. జెర్సీ హిందీ రీమేక్ ఫ్లాప్ తర్వాత గౌతమ్ కి ఈ ప్యాన్ ఇండియా మూవీ చాలా కీలకం. బ్లాక్ బస్టర్ అయితే మటుకు ప్యాన్ ఇండియా టాప్ లీగ్ లోకి వెళ్ళిపోతాడు.



# మీ అమ్మ నెంబర్ ఇవ్వండి !

## అభిమానికి నిధి ఏం చెప్పిందంటే



గ్లామర్ డాల్ నిధి అగర్వాల్ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీ షెడ్యూల్‌తో దూసుకుపోతోంది. 'సవ్యసాచి' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన నిధి, మొదట్లో వరుస అవకాశాలు అందుకున్నప్పటికీ పెద్దగా హిట్లు దక్కించుకోలేపోయింది. అయితే, పూరి జగన్నాథ్ %-% రామ్ పోతినేని కాంబినేషన్‌లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమా నిధికి మంచి బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమాలో తన గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇస్మార్ట్ శంకర్ తర్వాత కొన్ని సినిమాలు చేసినా, వాటిలో ఏ మూవీ కూడా నిధి కెరీర్‌కి పెద్దగా ఉపయోగపడలేదు. అయితే ఇప్పుడు ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్‌గా నటించే ఛాన్స్ కొట్టేసింది.వాటిలో మొదటిది పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు'. ఈ సినిమాలో నిధి చారిత్రాత్మక పాత్రకు కావలసిన విద్యల్ని నేర్చుకొని తన పాత్రలో ఒదిగిపోయింది. గుర్రపు స్వారీ, కత్తి యుద్ధం వంటి విన్యాసాలతో అదరగొట్టనుంది. ఇదే కాకుండా, మారుతి కాంబినేషన్‌లో రూపొందుతున్న మరో భారీ ప్రాజెక్ట్ ప్రభాస్ 'రాజా సాబ్' సినిమాలోనూ నిధి హీరోయిన్ గా నటిస్తోంది. మరోవైపు వెంకటేష్ %-% త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందనున్న సినిమాలో కూడా నిధిని హీరోయిన్‌గా ఫైనల్ చేశారనే టాక్ ఫిలింనగర్‌లో వినిపిస్తోంది. క సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, తన ఫాలోవర్లతో ముచ్చటిస్తూ ఉంటుంది నిధి అగర్వాల్ . ఈమధ్య ఓ ఫ్యాన్ సరదాగా, "మీ అమ్మగారి నంబర్ ఇవ్వండి ప్లీజ్. మన పెళ్లి సంబంధం గురించి మాట్లాడతాను%ౌ%" అని అడిగాడు. దీనికి నిధి నవ్వుతూ "అవునా? చిలిపి!" అంటూ సరదాగా స్పందించింది. నిధి రిప్లై ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. గ్లామర్, టాలెంట్, అటిట్యూడ్ అన్నింటినీ కలబోసుకుంటూ టాలీవుడ్‌లో తన స్థానాన్ని బలంగా చేసుకునే దిశగా నిధి అగర్వాల్ అడుగులు వేస్తోంది. స్టార్ హీరోలతో సినిమాలు

# 'రాజాసాబ్' లో మరో ఇంట్రెస్టింగ్



## మిల్కీ బ్యూటీ స్పెషల్ సాంగ్

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ది రాజాసాబ్' ఇప్పటికే ఎలాంటి అంచనాలు క్రియేట్ చేసిందో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు మారుతి డైరెక్ట్ చేస్తుండగా ఈ సినిమాని హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై అంచనాలు రెట్టింపు చేశాయి. అయితే 'రాజాసాబ్' నుంచి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ బయటకొచ్చింది.


ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉండబోతోందట. ఈ సాంగ్ కోసం చాలామంది హీరోయిన్ల పేర్లు చెక్ చేసినా.. చివరకు మిల్కీ బ్యూటీ తమన్నాని ఓకే చేసినట్లు టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ అయినా బాలీవుడ్‌లో అయినా స్పెషల్ సాంగ్ అంటే వెంటనే అందరికీ గుర్తుకు వచ్చే పేరు తమన్నా. అంతలా అమ్మడు అక్కడి స్పెషల్ సాంగ్స్‌తో క్రేజ్ తెచ్చుకుంది. ఈ బ్యూటీ ఇప్పుడు రాజా సాబ్ సినిమాలో స్పెషల్ సాంగ్‌లో చేస్తుందనే టాక్ ఈ సినిమాపై మరింత ఇంట్రెస్ట్ పెంచింది. గతంలో ప్రభాస్, తమన్నా రెబల్, బాహుబలి 1, బాహుబలి 2 వంటి సినిమాల్లో కలిసి నటించారు. మరి నిజంగానే తమన్నా రాజాసాబ్ కోసం స్పెషల్ ఎంట్రీ ఇస్తుందేమో చూడాలి.

# వేల కోట్లు కొల్లగొడుతున్న డైనోసార్లు

కొన్ని హాలీవుడ్ ఫ్రాంచైజీలకు క్రేజ్ చాలా ఎక్కువ. స్పైడర్ మ్యాన్, అవెంజర్స్, ఐరన్ మ్యాన్, మమ్మీ లాంటివి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. వీటికి ఎన్ని కొనసాగింపులు వచ్చినా సరే జనాలు ఎగబడి చూస్తారు. అలాని ప్రతి భాగంలో కొత్త కథేమీ ఉండదు. జస్ట్ ముందు వచ్చిన వాటికి కొన్ని మార్పులు చేసి, యాక్షన్ ఎపిసోడ్లు భారీగా పెట్టి పని కానిచ్చేస్తారు. అదనంగా 3డి, ఐమాక్స్, ఐస్ అంటూ ప్రత్యేకంగా వెర్షన్లు రిలీజ్ చేయడం ద్వారా ఎక్కువ శాతం ఆడియన్స్ ని ఆకట్టుకుంటారు. ప్రస్తుతం జురాసిక్ వరల్డ్ రీ బర్త్ ఇదే పనిలో ఉంది. ఇండియాతో పాటు ప్రపంచవ్యాప్తంగా మొన్న జూలై 4 రిలీజైన సంగతి తెలిసిందే. నాలుగు రోజులకు గాను ఇండియాలో సుమారు 45 కోట్ల దాకా వసూలు చేసినట్టు ట్రేడ్ రిపోర్ట్. ఇది చాలా పెద్ద మొత్తం. నిన్న సోమవారం వర్కింగ్ డే నాడు వేరే ఏ సినిమాకు సాధ్యం కాని రీతిలో డీసెంట్ నెంబర్లు దీనికే నమోదయ్యాయి. సండేతో పోలిస్తే డెబ్భై శాతం దాకా డ్రాప్ ఉన్నప్పటికీ అనుకున్న దానికన్నా జురాసిక్ వరల్డ్ రీ బర్త్ ఎక్కువ పే చేస్తోంది. మొదటి మూడు రోజులు హంగామా చేసిన కన్నప్ప, ఇటీవలే విడుదలైన తమ్ముడు కూడా రాకాసి బల్లుల కన్నా చాలా తక్కువ వసూలు చేయడం గమనార్హం. బ్రాడ్ పిట్ ఎఫ్1 కన్నా జురాసిక్ రీ బర్త్ కే ఎక్కువ ఆదరణ దక్కుతున్న వైనం దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. నిజానికి జురాసిక్ వరల్డ్ రీ బర్త్ మీద పెద్దగా పాజిటివ్ రివ్యూలు రాలేదు. చూసిందే మళ్ళీ చూపించారనే కామెంట్స్ ఎక్కువగా వచ్చాయి. అయినా ఆడియన్స్ ఒక్కసారి చూడాలని డిసైడైపోయారు. ఫలితంగా ఈ సినిమా వరల్డ్ వైడ్ ఇప్పటిదాకా 322 మిలియన్ డాలర్లు వసూలు చేసిందట. అంటే మన కరెన్సీలో 2765 కోట్లు. అందరూ ఆహా ఓహో అని మెచ్చుకున్నా ఎఫ్1 వసూలు చేసింది కేవలం 293 మిలియన్ డాలర్లు (2515 కోట్లు). దీన్ని బట్టే రాకాసి బల్లులు జనాన్ని ఎంతగా థియేటర్లకు రప్పించాయో అర్థం చేసుకోవచ్చు. ఈ వారం సూపర్ మ్యాన్ వస్తున్నాడు కాబట్టి డైనోసార్ల దూకుడుకు బ్రేక్ పడే సూచనలు ఎక్కువగా ఉన్నాయి.



# ఇండియన్-2 నుంచి ఆయనలా తప్పించుకున్నాడు



ఇండియన్.. సౌత్ ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే అత్యుత్తమ చిత్రాల్లో ఒకటే కాదు.. అతి పెద్ద బ్లాక్ బస్టర్లలోనూ ఒకటి. ఆ సినిమాను నిర్మించింది తెలుగు నిర్మాత అయిన ఏఎం రత్నం. కానీ ఇండియన్ సీక్వెల్ విషయానికి వచ్చేసరికి ప్రొడ్యూసర్ మారిపోయాడు. నిజానికి ఏఎం రత్నమే ఈ సినిమాను కూడా చేయాల్సిందట. ఆయన కూడా అందుకు ఆసక్తిగానే ఉన్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆ సినిమా లైకా ప్రొడక్షన్స్ సంస్థకు వెళ్లిపోయిందని రత్నం ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇండియన్ సినిమా నిర్మాతే తనే కాబట్టి.. సీక్వెల్ తీసే హక్కు తనకే ఉందని, ఆ సినిమాను వేరే సంస్థ ప్రొడ్యూస్ చేసినందుకు తనకు నష్టపరిహారం కూడా దక్కిందని రత్నం చెప్పడం విశేషం. తన ప్రొడక్షన్లో శంకర్ తీసిన ఇండియన్ సినిమా చరిత్ర సృష్టించిందని.. సోషల్ ఇష్యూస్‌ను కమర్షియల్‌గా చెప్పడం ఈ సినిమాతోనే మొదలైందని రత్నం చెప్పారు. ఇప్పుడు రాజమౌళి నంబర్ వన్ దర్శకుడిగా ఎదిగాడని.. కానీ ఒకప్పుడు శంకర్‌ను మించిన దర్శకుడు లేడని.. కమర్షియల్ సినిమాను గొప్ప స్థాయికి తీసుకెళ్లాడని రత్నం కొనియాడారు. శంకర్ కమిట్మెంట్ చాలా గొప్పదని.. సినిమా చేస్తున్న సమయంలో ప్రతి విషయం దగ్గరుండి చూసుకునేవాడని.. ఒక యజ్ఞంలా సినిమా తీసేవాడని.. ఆ టైంలో ఫ్యామిలీ ఫంక్షన్లు సహా వేటికీ వెళ్లేవాడు కాదని రత్నం చెప్పారు. ఇండియన్-2 తీయాలని శంకర్ అనుకున్నపుడు తనతో మాట్లాడాడని.. తనే ప్రొడ్యూస్ చేద్దామని అనుకున్నానని.. కానీ లైకా సంస్థకు మరో సినిమా చేయాల్సిన కమిట్మెంట్ ఉండడంతో ఆ చిత్రం వాళ్లకు వెళ్లిందని రత్నం చెప్పారు. ఐతే తమిళంలో వాళ్లే తీసుకున్నా.. తెలుగు వరకు తాను ప్రొడ్యూసర్‌గా ఉంటానని చెప్పానని.. కానీ తర్వాత ఆ వెర్షన్ కూడా వాళ్లే టేకప్ చేసి ఇండియన్ ఒరిజినల్ నిర్మాత అయిన తనకు నష్ట పరిహారం ఇవ్వడానికి అంగీకరించారని రత్నం తెలిపారు. లైకా సంస్థ ప్రతినిధి కూడా తన ఫ్రెండే అని.. తన ద్వారానే శంకర్‌తో అతడికి పరిచయం జరిగి ఆయనతో 2.0, ఇండియన్-2 సినిమాలు తీశారని రత్నం తెలిపారు.

# మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీలో
# నకిలీ అక్రిడేషన్స్ తో విలేకరులు




మహబూబాబాద్ (ప్రశ్న న్యూస్) మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో కొందరు నకిలీ అక్రిడేషన్ తో విలేకరులుగా చలామణి అవుతూ అధికారులను,పార్టీల నాయకులను,కుల సంఘాల నాయకులను నమ్మిస్తూ మోసాలకు పాల్పడుతున్నారనీ విశ్వసనీయ సమాచారం
వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కొందరు విలేకరులు నకిలీ అక్రిడేషన్ చూపిస్తూ ప్రభుత్వ అధికారులను,పార్టీ నాయకులను,కుల సంఘాలను నమ్మిస్తూ అక్రమ వసూళ్లు పాల్పడుతున్నారని మండల,జిల్లాస్థాయిలో జర్నలిస్టులు చర్చించుకుంటున్నారు.

### నకిలీ అక్రిడేషన్లు ఎలా తయారు చేస్తున్నారు.?

ప్రభుత్వ ఆమోదంతో పొందాల్సిన అక్రిడేషన్లను, కొందరి జర్నలిస్టుల అక్రిడేషన్ల కార్డులను ఫోటో ఎడిట్ ద్వారా ఫ్రొజ్జరీ చేసి అసలు అక్రిడేషన్లు గల వ్యక్తుల ఫోటోల స్థానాల్లో వీరి ఫోటోలను డిజిటల్ మార్పు చేసుకుని ఇటు పేర్లను అంతేకాకుండా అక్రిడేషన్ నెంబర్లను సైతం మార్చి ఫోర్జరీకి పాల్పడుతూ విలేకరులుగా సమాజంలో తిరుగుతూ అక్రమ వసూలు చేపట్టి జర్నలిస్టు వృత్తికి మారని మచ్చ తెస్తున్నారని అట్టి జర్నలిస్టులు తో అధికారులు, ప్రజలు పార్టీల నాయకులు, కుల సంఘ నాయకులు అప్రమత్తంగా ఉండాలని వారు చేసే మోసాలను ఎండగట్టాలని వర్కింగ్ జర్నలిస్టులు సూచిస్తున్నారు.

## ఓయూ పి. హెచ్. డి. అడ్మిషన్లలో
## బిసి విద్యార్థులకు రిజర్వేషన్లు పెంచి న్యాయం చేయాలి
### విసి కుమార్ ను కలిసిన - ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు



ఓయూ (ప్రశ్న న్యూస్)ఉస్మానియా యూనివర్సిటీ వివిధ డిపార్టుమెంటులలో నిర్వహిస్తున్న పి హెచ్ డి అడ్మిషన్ల కోసం సీట్ల కేటాయింపు ప్రక్రియలో అనేక లోపాలు ఉన్నాయని దీనివల్ల బీసీ విద్యార్థులకు చాలా తీవ్ర నష్టం జరుగుతుందని ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు విసి కుమార్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఒక డిపార్టుమెంటు లో 10 సీట్ల కంటే ఎక్కువగా సీట్లు ఉన్నప్పుడు మాత్రమే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను అమలు చేయాలని ఓయూ విసిని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఓయూ నూతన పి హెచ్ డి అడ్మిషన్ సీట్ మ్యాట్రిక్స్ రూపొందించి బిసి విద్యార్థులకు న్యాయం చేస్తానని ఓయూ విసి కుమార్ ఓయూ విద్యార్థి సంఘాల నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. గతంలో బిసి విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని సవరించి ఇకనుండి బిసి విద్యార్థులకు అన్యాయం జరగకుండ నూతన అడ్మిషన్ స్వీట్ మ్యాట్రిక్స్ విధానాన్ని అమలు చేసి అన్ని ప్రవేశ పరీక్షల అడ్మిషన్లలో ప్రక్రియలో ఈ విధానాన్ని అమలు చేసి బిసి విద్యార్థులకు న్యాయం చేస్తామని విసి కుమార్ ఓయూ విద్యార్థి సంఘాల నాయకులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంపాల రాజేష్, బొల్లెపల్లి స్వామి గౌడ్, నాగేశ్వరావు,కొమ్మర బోయిన సైదులు యాదవ్, పుదారి హరీష్ గౌడ్, వీరబోయిన లింగయ్య యాదవ్,సుమంత్, గణేష్ యాదవ్,నిఖిల్, కౌశిక్,లింగాల మహేష్, శ్రీకాంత్, వంశీ, కంబాల పల్లి మహేష్ ,శివ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి దిక్సూచి..
# వైఎస్ రాజశేఖర్‌రెడ్డి



ఓజిలి(ప్రశ్న న్యూస్) ప్రజలకు భరోసాగా అన్నదాతలకు అండగా సంక్షేమానికి, అభివృద్ధికి చిరునామాగా వెలుగొందిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైయస్ఆర్ పేరు రాష్ట్ర ప్రజలకు ఓ భరోసా. అన్నదాతలకు అండ. సంక్షేమానికి, అభివృద్ధికి చిరునామా. అర్హతే ప్రామాణికంగా సంతృప్తస్థాయిలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన మహనీయుడని ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పేద విద్యార్థులను ఉన్నత విద్య చదివించిన విద్యా దాత. ఆరోగ్య శ్రీ పథకంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణ దాత. పంట ఎండినా నష్టపోమనే ధీమా రైతులకు కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని పండగలా మార్చిన రైతు బాంధవుడు అయ్యారని కొనియాడారు ఆరిమేను పాడు యువత. ఓజిలి మండలం లోని ఆరిమేను పాడు గ్రామం లో 76డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకొని, వైయస్ఆర్ అభిమానులైన గుంటమడుగు మహేష్ రాజు,(యుఎస్ )రుద్రరాజు కిరణ్ రాజు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ హయాంలో పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప?థకాలు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. అర్హతే ప్రామాణికంగా సంతృప్తస్థాయిలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన మహనీయుడు ఆయన. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పేద విద్యార్థులను ఆదుకున్న విద్యా దాత. ఆరోగ్య శ్రీ పథకంతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణ దాత. పంట ఎండినా నష్టపోమనే ధీమా రైతులకు కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని పండగలా మార్చిన రైతు బాంధవుడు అని కొని ఆడారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రఘురామరాజు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు, ఉప సర్పంచ్ గుంటమడుగు సుకుమార్ రాజు, కోటి, అజముతుల్లా, ఈశ్వర్ రాజు, పట్టాభి రాజు, వంశి, శ్రీను, శ్రావణ్, వెంకటేష్, మహేష్, సుబ్బరాయులు రాజు వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చింది"303"కోట్లు కాంగ్రెస్ డబ్బకొడుతుంది బిజెపి:శ్రీ గణేష్





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో చేపట్టనున్న ఎలివేటెడ్ కారిడార్లలో భాగంగా సేకరించిన భూముల పరిహారం సొమ్మును సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో అభివృద్ధి కోసం ఉపయోగించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.దినికి సంబంధించిన జీవోనుమొన్ననే విడుదల చేసిన సంగతి విదితమే!కానీ ఇక్కడే అసలు విషయానికి వస్తే "303"కోట్ల రూపాయలు మా ద్వారానే బోర్డు ఖాతాలోకి జమ అయ్యిందని ఒకరు పై మరొకరు ఆరోపణల పర్వానికి తెర లేపారు.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ గణేష్.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసలు ఎలివేటెడ్ కారిడార్ల ప్రాజెక్టు సంబంధించిన "303"కోట్ల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన విషయం అందరు మరచి,స్థాయి మరిచి మాట్లాడుతున్నారు.అసలు రెండు రాజీవ్ రహదార్ల పూఎలివేటెడ్ కారిడార్లు నిర్మాణం కోసం భూ సేకరణ జరుపుతున్న సమయంలో కంటోన్మెంట్ బోర్డుకి చెందిన "24:7 గుంటల స్థలానికి నష్టపరిహారం"303 కోట్ల,62 లక్షల రూపాయలు కేంద్ర మంత్రుత్వ శాఖ ఖాతాలో జమ చేసిన ప్రభుత్వం.అలాగే రక్షణ మంత్రిత్వ శాఖ సంబంధించిన భూములు "160"ఎకరాలు కోల్పోయినందంకు బదులుగా "400" ఎకరాల భూమిని రక్షణ మంత్రిత్వ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం భూమిని బదిలీ చేశారు.ఇది వాస్తవం,అసలు ఎలివేటెడ్ కారిడార్ల ప్రాజెక్టులో "సీ"ల్యాండ్ అర్థం కంటోన్మెంట్ బోర్డు స్థలం అన్నమాట.అంటే గ్రామ కంఠం స్థలాన్ని కంటోన్మెంట్ తమ ఆధీనంలో తీసుకుని "సీ" ల్యాండ్ గా మార్చింది.అయితే ఇక్కడి దాకా బాగానే ఉంది.తెలంగాణసర్కార్ చేపట్టబోతున్న ఎలివేటెడ్ కారిడార్లు ప్రజల కోసం కాదని ప్రశ్నించారు ఎమ్మెల్యే శ్రీ గణేష్.ఏమైనా భాజపా కి చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం బోర్డు పరిస్థితి బాగా లేదు, ఎంఓడి నుంచి రావాల్సిన సర్వీస్ చార్జీలు "1152" కోట్ల బకాయిలు.దానిలో కనీసం "300" కోట్లు తీసుకువస్తే బోర్డు పరిధిలో నివసించే ప్రజలకు,అలాగే బోర్డు ఉద్యోగుల గౌరవ వేతనం,పెన్షన్ లకే సగటున నెలకు సుమారు 5 నుంచి 6 కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నట్లు సమాచారం.ఇన్ని ఇబ్బందులు మధ్య తలమునకలైతున్న బోర్డు.కానీమన భాజపా నాయకులు మాత్రం "సొమ్ము ఒకడిది సోకు మరోకడిది అన్న చందనంలా వ్యవహరించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.అదిగాక "303"కోట్లు విషయం పై క్లూప్తంగ వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ ఏరియాలో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం తీసుకున్న భూములకు కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన 303 కోట్లను కంటోన్మెంట్ బోర్డుకు వచ్చేలా చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రివర్గానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.హైదరాబాద్ నార్త్ సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటోన్మెంట్ ప్రజల తరపున నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ పోటా పోటిగా సమావేశాలు ఏర్పాటు చేసి తామే నిధులు తెచ్చాం అనడం నిజంగా శోచనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సొమ్ము రాష్ట్ర ప్రభుత్వానిది,సోకు కేంద్ర ప్రభుత్వానిది లాగా ఆయన అభివర్ణించారు.గత నవంబర్ లోనే రాష్ట్ర ప్రభుత్వం జీవో ద్వారా నిధులను కంటోన్మెంట్ బోర్డుకు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించింది,ఆ నిధులు బోర్డుకు వచ్చే విధంగా కృషి చేసింది కూడా, నిధుల లేమితో బాధపడుతున్న కంటోన్మెంట్ బోర్డుకు 303 కోట్లు రావడంతో కంటోన్మెంట్ బోర్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు,విద్యుత్తు తదితర మౌలిక వసతులకు నిధులు సమకూరినట్లే అన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం వల్లే కంటోన్మెంట్ బోర్డుకు 303 కోట్ల నిధులు వచ్చాయి.ఇప్పటికైనా బిజెపి మంత్రులు,ఎంపీలు వారి రాజకీయం పక్కనపెట్టి కంటోన్మెంట్ బోర్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఏ మేరకు నిధులు తీసుకువస్తారో కంటోన్మెంట్ ప్రజలకు తెలియజేయాలి కనీస బాధ్యత వారి పై ఉందన్నారు. కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసిలో విలీనం చేస్తారా లేక ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడతారా? దీనిపై బిజెపి ఎంపీలు,మంత్రులు, కంటోన్మెంట్ ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు.నిజంగానే బిజెపి ఎంపీలు,మంత్రులు 303 కోట్లు రావడానికి కృషి చేసినట్లయితే ఆర్మీ భూముల కింద జవహర్ నగర్ లో భూములు తీసుకోకుండా వాటికి కూడా కేంద్రం నుంచి నిధులు తీసుకువస్తే చాలా బాగుంటుంది.ఎంపీ గా గెలిచి 13 నెలలు కావస్తున్నా ఇంతవరకూ 13 రూపాయలు తేలేని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ కంటోన్మెంట్ ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర భూమి ఉంటే ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుంది, కానీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో అంతా ఆర్మీ కి చెందిన స్థలాలు ఉండడంతో ఇబ్బంది కరంగా మారింది, అలాగే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఎలివేటెడ్ కారిడార్ల వల్ల ప్రైవేట్ ఆస్తులు కోల్పోతున్న వ్యక్తులకు కూడా ఎటువంటి నష్టం జరగకుండావారికి అన్ని విధాలా న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది.ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో ఉత్తర తెలంగాణ అభివృద్ధి జరగడంతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గ స్వరూపమే మారిపోతుంది. ఈ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం నేను ఎమ్మెల్యేగా ఉండగా ప్రారంభం కావడం నా పూర్వజన్మ సుకృతం ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి,నాకు వెన్నంటి నిలిచిన కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు నా ధన్యవాదాలు,మరో విషయం ఏమిటంటే ఈ ఎలివేటెడ్ కారిడార్లు ప్రాజెక్టు రావడానికి, అలాగే "303" కోట్లు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి సహాయపడే విధంగా వ్యవహరించిన ఇద్దరు ప్రముఖులు వారు మొదటిగా సిఎం ఓఎస్డీ అజిత్ రెడ్డి, మరోకరు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ వీరిద్దరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఎమ్మెల్యే శ్రీ గణేష్.

# భాజపా,భారసా "303" కోట్లతో కొట్లాట





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం విషయంలో భాజపా కాంగ్రెస్ రాజకీయం చేయడం మానుకోవాలని మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ హయాంలోనే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదనలకు అంకురార్పణ జరిగినట్లు స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సీఈఓ మధుకర్ నాయక్ ఎనలేని కృషి చేశారని,ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి నిధులు తీసుకువచ్చామని భాజపా కాంగ్రెస్ సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.భాజపా నాయకులకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుండి రావాల్సిన వందల కోట్ల సర్వీస్ చార్జీలు తీసుకువచ్చేలా ఒత్తిడి చేసి కంటోన్మెంట్ అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు.భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ఉన్న సమయంలోనే పాదయాత్రలో భాగంగా కంటోన్మెంట్ కు రావలసిన సర్వీస్ ఛార్జీలను"1152"కోట్లు తీసుకొస్తామని ప్రగల్భాలు పలికారని ఇప్పటివరకు భాజపా నాయకులు కంటోన్మెంట్ కు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు.వేల కోట్లతో నిర్మించబోయే ఎలివేటెడ్ కారిడార్ల అంశాన్ని కాంగ్రెస్ భాజపాలు తమ కోటలోనే వేసుకోవాలని అనుకోవడం సిగ్గుచేటని అన్నారు.గత ఐదు సంవత్సరాలుగా కంటోన్మెంట్ పాలకమండలికి ఎన్నికలు నిర్వహించకుండా కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయడం సమంజసం కాదని జెఎంఆర్ అన్నారు.కంటోన్మెంట్ ఎన్నికలను వెంటనే నిర్వహించాలని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించామని త్వరలోనే కోర్టు తుది తీర్పు వెల్లడించనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళినీ కిరణ్,అనిత ప్రభాకర్, శ్యాం కుమార్,లోక్ నాథ్, శ్రీధర్,విజయ్,కొండల్,సిఖేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ సీనియర్ నేత మర్రి:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంలో భాగంగా ఆస్తులు కోల్పోతున్న కంటోన్మెంట్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం కూడా నష్టపరిహారం అందించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మర్రి అమరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణ మూలంగా కంటోన్మెంట్ ప్రజలు తమ విలువైన ఆస్తులను భూములను కోల్పోతున్నట్లు తెలిపారు.ప్రజలు కోల్పోతున్న ఆస్తులకు భూములకు నగదు పరిహారం చెల్లిస్తున్నారే తప్ప ఇందులో ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. కంటోన్మెంట్ లోని "సి"ల్యాండ్ గ్రామకంఠానికి చెందిన ప్రజల భూమిని తిరిగి పరిహారం రూపంలో చెల్లిస్తున్నారు తప్ప కేంద్ర ప్రభుత్వం ద్వారా చేసిందేమీ లేదని అన్నారు. టిఆర్ఎస్,బిజెపి నాయకులు కేంద్రాన్ని డబ్బులు అడుక్కునే స్థితికి తీసుకువెళ్లారని ఆరోపించారు.సర్వీస్ చార్జీల రూపంలో రావలసిన 1152 కోట్ల రూపాయలను తీసుకురావడంలో విఫలమవుతున్న భాజాపానేతలు తామే 303 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని నిధులు తీసుకు వచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.గతంలో బండి సంజయ్ పాదయాత్ర చేసిన తరుణంలో 1152 కోట్ల సర్వీస్ ఛార్జీలలో కొంత మేరకైనా తెస్తామని మాట ఇచ్చినప్పటికీ బిజెపి తన చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోయిందని అన్నారు.భాజాపా నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఎనిమిది మంది ఎంపీలు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి కంటోన్మెంట్ ప్రాంతానికి చేసిందేమీ లేదని దుయ్యబట్టారు.కంటోన్మెంట్ ప్రాంతానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు ఎంపీలు ఏం చేశారో చెప్పాలని ఆయన సవాల్ విసిరారు.

### భాజపా సీనియర్ నేత ఆర్కే:

బిజెపి సీనియర్ నేత రామకృష్ణ మహేంద్ర హిల్స్ లో ఉన్న తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ మూడు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు "303"కోట్లు వెనుక ఎంతో కసరత్తు ఉందన్నారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని,అందుకే దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రక్షణ మంత్రిత్వ శాఖ రాజ్ నాథ్ సింగ్, కేంద్ర పర్యటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ నలుగురు కలిసి కంటోన్మెంట్ కి "గిఫ్ట్"ఇచ్చింది అక్షరాల "303"కోట్లు రూపాయల నిధులు.ఈ నిధులు వల్ల రేపు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మౌళిక సమస్యల పై ఖర్చు చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.అంతే గాని కాంగ్రెస్, బిఆర్ఎస్ చేసింది ఏమీ లేదన్నారు.మరో విషయం ఏమిటంటే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించాలని,అలాగే "విలీనం వద్దు కంటోన్మెంట్ ముద్దు"అనే నినాదంతో ముందుకు పోతున్నట్టు ఆయన అన్నారు.

# మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుంది

**- 4 లేబర్ కోడులను**
**రద్దు చేయకుంటే గుణపాఠం తప్పదు**
**- సిఐటియు జిల్లా నాయకులు**
**నీరటి మల్లేష్**



రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్) మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని, కార్మికులకు గుదిబండగా మారిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో బుధవారం దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు ఫిల్మ్ మేరకు ప్రజాసంఘాల మద్దతుతో నేడు జరిగిన సమ్మెలో వివిధ ప్రజా సంఘాలు ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, డివైఎఫ్ఐ, పాల్గొని ఎమ్మార్వో ఆఫీస్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల జీవోను తగలబెట్టారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్ మాట్లాడుతూ ఈరోజు మన దేశంలో జరుగుతున్న ప్రభుత్వం మోడీ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా తొమ్మిది కార్మిక సంఘాల పిలుపుమేరకు శంషాబాద్ లో వివిధ రంగాల కార్మికులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో 44 చట్టాలు కార్మికులకు కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు రకాల కోడులను తెచ్చి కార్మికులకు ఎలాంటి హక్కు లేకుండా యజమానులకు పెట్టుబడిదారులకు మాత్రం పూర్తిగా కార్మికుల శ్రమను దోచుకునేందుకు ఈ కోడులు ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. ఇలాంటి కార్మికులకు ఉపయోగపడని కోడ్ లు ఎందుకన్నారు.
ఈ ప్రభుత్వం అధికారంలో రాకముందు ఈ దేశాన్ని ఈ కార్మికులను రక్షణగా ఉంచుతానని అన్ని రకాలుగా దేశ అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మాత్రం కార్మికుల నడ్డి విడిచి కార్మికుల బతుకులతో చెలగాటమాడుతూ, పేద ప్రజలను మహిళలను ఈ దేశ ప్రజలను కాపాడకుండా బక్షిస్తున్నాడని అన్నారు. ఇలాంటి ప్రభుత్వం ఉన్న ఊడిన ఒక్కటే అని ఒకవేళ ఈ నాలుగు కోడ్ లను రద్దు చేయకుంటే కార్మికులు ప్రజలు కలిసి ఇంటికి సాగనంపుతారని అన్నారు. ఇకనైనా మోడీ ప్రభుత్వం ఇలాంటి విధానాన్ని వెనక్కి తీసుకొని కార్మికులకు ఉపయోగపడే విధంగా విధానాలు అవలంబించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు విజయ్, దర్శన్,శంషాబాద్ మున్సిపాలిటీ నాయకులు యాదమ్మ, సుజాత, రావెల నర్సింగరావు, శ్రీను, ఆశా వర్కర్స్, యూనియన్ నాయకులు, నవనీత, సులోచన, మంజుల, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్ పేట్ - ఆర్.సి.ఐ రోడ్డుపై వ్యర్థాల డంపింగ్

# పందుల స్వైర విహారం

- బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ లో పడకేసిన పాలన
- దుర్భరంగా మారిన బడంగ్ పేట్ - ఆర్.సి.ఐ ప్రధాన రోడ్డు
- ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే దడపుట్టిస్తున్న దుర్గంధం
- చెత్త వేయరాదనే బోర్డు చుట్టే వ్యర్థాల కుప్పలు
- వ్యర్థాల కుప్పల నుండి వెదజల్లే దుర్గంధంతో అనారోగ్య సమస్యలతో సతమతమవుచున్న ప్రజలు
- అధికారుల నిర్లక్ష్యం - పర్యవేక్షణ లోపమే ఈ పరిస్థితికి కారణం
- కార్పోరేషన్ అధికారులు స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించాలని ప్రజల డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మహనగరం లోని మున్సిఫల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీలలో ఎక్కడ చూసిన చెత్త, వ్యర్థాలు దర్శనం ఇస్తుంది. బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని బడంగ్ పేట్ నుండి ఆర్.సి.ఐ వెళ్ళే ప్రధాన రోడ్డుకు ఇరువైపుల చెత్త వేయడం జనాలకు ఒక వ్యసనంగా మారింది. చెత్త వేయరాదు, వేసిన వారికి వెయ్యి రూపాయల జరిమానా అనే బోర్డులు ఏర్పాటు చేసినను వాటిని ఎవరు పట్టించుకున్న ధాఖలాలు కనిపించట్లేదు. తెల్లవారుజామున, అర్ధరాత్రుళ్లు ఎవరు చూడటం లేదని చెత్త ఇతర వ్యర్థాలను వేసి వెళ్లిపోతుండడంతో ఈ ప్రాంతమంతా ముక్కుపుటాలు అధిరిపోయ్యే దుర్గంధంతో ఈ రహధారిలో ప్రయాణించా లంటే ఒళ్ళు గగుర్పోడుస్తుంది. అయితే రోడ్లపై వ్యర్థాలు వేయడం వల్ల పర్యావరణానికి హాని కలుగడమేకాక ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. రోడ్లపై చెత్త ఇతర వ్యర్థాలు వేయడాన్ని నివారించుటలో కార్పోరేషన్ అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకు సంకటంగా మారిందని పలువురు వాపోతున్నారు.

### పర్యావరణ కాలుష్యం..

రోడ్లపై వేసే వ్యర్థాలు, చెత్తలో ఉత్పన్నమయ్యే భయంకర బాక్టీరియా ఇటీవల కురుస్తున్న వర్షం నీటితో కలిసి భూగర్భ జలాలను కలుషితం చేస్తాయి, అలాగే గాలిని కలుషితం చేసి తీవ్ర అనారోగ్య సమస్యలకు కారణమవుతుంది. ఇక ఈ వ్యర్థాల నుండి వెదజల్లే దుర్వాసన, బాక్టీరియాతో భయంకరమైన వ్యాధులు వ్యాపిస్తాయని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. అలాగే రోడ్లుకు ఇరువైపుల వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల ఈ ప్రాంతమంతా ఆత్యంత దయానీయంగా మారింది. వ్యర్థాలు రోడ్లపై పేరుకుపోవడం వల్ల ఈ ప్రాంతంలో ప్రయాణించే వాహణధారులకు, పాధాచారులకు తీవ్ర అసౌకర్యంగా మారింది.

### పందుల స్థైర్యవిరాహం..

బడంగ్ పేట్ నుండి ఆర్.సి.ఐ వెళ్ళే ప్రధాన రహదారిపై యద్దేశ్ఛగా వ్యర్థాలను వేస్తుండడంతో ఈ ప్రాంత మంతా దుర్గంధబరితమై తీవ్ర ఇబ్బందికరంగా మారిందని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై బడంగ్ పేట మున్సిఫల్ కార్పోరేషన్



అధికారులకు ఎన్నోసారు పిర్యాదులు చేసినప్పటికి వారి నుండి ఎలాంటి స్పందన లేదని ఈ ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉండగా రోడ్డుపై చెత్తతో పాటు చికెన్, మటన్ షాపుల వ్యర్థాలతో పాటు ఈ ప్రాంతంలో ప్రతి బుదవారం జరిగే వీది సంతలో అమ్ముడుపోని పాడైన కూరగాయలను బాహటంగా రోడ్డుపై కుప్పలు కుప్పలుగా వేస్తుండడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. పందుల పెంపకంపై ప్రభుత్వం పలు నిబంధనలు విధించిన పందుల పెంపకందారులు వాటిని వీధుల్లో వదిలేయడం వల్ల విచ్చలవిడిగా తిరుగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. మున్సిఫల్ కార్పోరేషన్ సిబ్బంది నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతో రోడ్డుపై ఇష్టానుసారం వ్యర్తాలను డంపింగ్ చేయడంతో ఈ ప్రాంతమంతా దుర్గందభరితమై రోడ్డుపై సంచరించే వారికే కాక చుట్టుపక్కల ఉన్న కాలనీల వారికి తీవ్ర విఘాతంగా మారింది. దీనికి తోడు రోడ్డుపై వేస్తున్న వ్యర్థాల కుప్పలను పందులు చెల్లా చెదురు చేస్తు రాజ్యమేలుచుండడంతో ఈ ప్రాంతమంతా భయానకంగా మారింది. ప్రతి ఉదయం ఈ రోడ్డుపై వాకింగ్ కోసం వచ్చే వారికి ఈ వ్యర్థాల నుండి వెదజల్లే దుర్గందం ప్రాణ సంకటంగా మారిందని పలువురు తమ ఆవేదన వ్యక్తం చేసారు. మున్సిఫల్ కార్పోరేషన్ కు చెత్త సేకరణ కోసం సరిపడు వాహణాలు, సిబ్బంది ఉన్నాను ఆధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుంది. చెత్త సేకరణ చేసే సిబ్బంది తమపైన పనిచేసే సూపర్వైజర్ల ఆదేశాల మేరకు పనిచేస్తున్నను, అది పూర్తి స్థాయిలో జరగడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు వీధుల్లో పేరుకుపోయిన చెత్తను పరిశీలిస్తే సిబ్బంది పనితీరు తెలుస్తుందని ప్రజలు అధికారులను కోరుచున్నారు. పందులు విచ్చలవిడిగా తిరుగుతుండడంతో వ్యాధులు ప్రబలుతాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రబలే అంటువ్యాధులలో ప్రదానమైన డెంగ్యు వ్యాధికి పందులే మూలకారకాలని, జనాలు జీవించే పరిసర ప్రాంతాలలో పందుల సంచారాన్ని అరికట్టాలని వైద్యశాఖ ఆదేశాలు ఉన్నప్పటికి వాటి అమలు చేయడంలో కార్పోరేషన్ సిబ్బంది విఫలమైన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక ఈ పరిసర ప్రాంతాలలో పందులను పెంచే వారు పెద్ద పెద్ద ప్లాస్టిక్ డ్రమ్ముల్లో పాడై పాచిపోయిన ఆహర పదార్థాలను తెచ్చి పందులకు వేయడంతో పరిస్థితి అత్యంత దయానీయంగా మారింది. ఇది మరింత ఆందోళన కలిగించే విషయమని జనాలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అధికారుల వ్యవహరశైలితో సమస్యలు ఉత్పన్నమవు తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మున్సిఫల్ కమీషనర్ స్పందించి స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పరిశీలించి రోడ్డుపై వేసే వ్యర్థాలను అరికట్టి, దీనికి పాల్పడుచున్న వారిపై కఠిన చర్యలు తీసుకోని, పందుల పెంపకంపై ఉన్న నిబందనలను కఠినంగా అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఈఓ రమాదేవిపై దాడి చేయడం అమానుషం

### రాష్ట్రీయ వానర సేన



బాలాపూర్ (ప్రశ్న న్యూస్) భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఈవో (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) రమాదేవిపై పురుషోత్తపట్నం గ్రామంలో భూకబ్జాదారులు దాడి చేయడం దారుణమని రాష్ట్రీయ వానర సేన ఒక ప్రకటన విడుదల చేసారు. భూకబ్జాదారుల దాడిలో స్పృహ కోల్పోయిన ఆమెను స్థానికులు వెంటనే ఆసుపత్రిలో చేర్పించారని తెలిసింది. ఆలయ భూముల కబ్జాకు సంబంధించి ఈవో, సిబ్బందిని అడ్డుకునే ప్రయత్నంలో ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో భద్రాచలం, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. భద్రాచలం ఆలయ భూములపై రాష్టీయ వానర సేన హైకోర్టులో పిల్ వేసి విజయం సాధించగా ఈవో రమాదేవి, ఆలయ భూముల అక్రమణలను అడ్డుకునేందుకు పురుషోత్తపట్నం వెళ్ళిన ఈఓ రమాదేవిపై దాడి జరిగడం అమానుషమని ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్టీయ వానరసేన ఒక ప్రకటన విడుదల చేసారు.

## జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి: హరీష్ రావు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణా భవన్ లో గ్రేటర్ హైదరాబాద్ మైనార్టీ సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని, ప్రజలు రేవంత్ రెడ్డిపై కోపంగా ఉన్నారని అన్నారు. కేసీఆర్ పాలనలో మైనార్టీలు సంతోషంగా ఉన్నారని, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, ఇంగ్లీష్ మీడియం విద్య, ఇమామ్‌లకు గౌరవ వేతనం, రంజాన్ తోఫా వంటి పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. మైనార్టీలకు రూ.4 వేల కోట్ల బడ్జెట్, ఇమామ్‌లకు రూ.12 వేల వేతనం, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లో రూ.25 లక్షలు లాంటి హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని హరీష్ రావు ఆరోపించారు. షాదీ ముబారక్, రంజాన్ తోఫా, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రద్దు చేసిందని, 20 నెలల్లో ఒక్క మైనార్టీ నేతను మంత్రిని చేయలేదని విమర్శించారు. కేసీఆర్ మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చి, మహమూద్ అలీని మంత్రిగా నియమించి గౌరవించారని హరీష్ తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైడ్రా, మూసీ పేరుతో ముస్లిం ఇళ్లను కూల్చి, నష్టపరిహారం కూడా చెల్లించలేదని, బీజేపీతో సన్నిహితంగా ఉంటున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ బై-ఎలక్షన్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో

# విద్యార్థులతో వెట్టిచాకిరి

- లేబర్ అవతారమెత్తించిన వార్డెన్ ఉట్టు నరేష్
- విద్యార్థులకు మోతకోలు బరువెత్తిన వార్డెన్
- పేద విద్యార్థులను చూస్తే... అధికారులకు చులకన
- చదువు కోసం పంపిస్తే కూలి పనులు చేయిస్తారా ?
- ప్రశిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క విద్యార్థి ప్రైవేట్ విద్యా సంస్థలను వదిలి ప్రభుత్వ విద్యా సంస్థలలోనే విద్యనభ్యసించేలా ప్రతి ప్రభుత్వ విద్యా సంస్థలలోనే సన్నబియ్యంతో కూడిన అన్నం. వారానికి ఐదు రోజులు గుడ్డు, పప్పు, కూరగాయలతో భోజనం పెడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని ప్రభుత్వ విద్యా సంస్థలలోనే చేర్పించాలన్న సదుద్దేశ్యంతో అన్ని వసతులు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దేవుడు కనికరించిన పూజారీ కనికరించలేదు అన్నట్టు ఉంది ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాల వసతి గృహం వార్డెన్ పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం సౌకర్యాలు కల్పిస్తున్నా వాటిని అమలు పరచడంలో సదరు వసతి గృహం వార్డెన్ ఉట్టు నరేష్ నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు విద్యార్థులు మండిపడుతున్నారు. ప్రస్తుతం ప్రైవేట్ విద్యా సంస్థలు వసూళ్లు చేస్తున్న ఫీజులు భరించలేక, ప్రభుత్వ విద్యా సంస్థలు కల్పిస్తున్న సౌకర్యాలను, సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా సంస్థల వైపు మొగ్గు చూపుతుంటే విద్యాశాఖలో ఒక్కరిద్దరు కింది స్థాయి అధికారులు చేసే నిర్లక్ష్యపు పనుల కారణంగా ప్రభుత్వ విద్యా సంస్థల కంటే ప్రైవేట్ విద్యా సంస్థల వైపే తమ దృష్టిని సారిస్తున్నారని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**






**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడతున్న పథకాలతో నిపుణులైన విద్యావంతులతో ఉన్నత విద్య, విద్యార్థులు సాధిస్తున్న ఉత్తీర్ణత శాతం, విద్యార్థులకు పెడుతున్న భోజన పథకం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు చూసి ఎక్కువ శాతం విద్యార్థుల తల్లిందండ్రులు ప్రభుత్వ విద్యా సంస్థలలో చేయిస్తున్నారు. ఇదిలా ఉంటే మేడ్చల్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సరైన సౌకర్యాలు కనిపించకపోవడమే కాకుండా విద్యార్థులతో పనులు చేయిస్తున్నారన్న విశయం ఆ నోట ఈ నోట విన్న సదరు వసతి గృహంలోని విద్యార్థుల తల్లిదండ్రులు కాకుండా ఇతర ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు వసతి గృహంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల పరిస్థితి ఇలా ఉంటే మా పిల్లలతో ఎంత పని చేయిస్తున్నారని పలువురు స్థానిక విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు విద్యార్థుల తల్లిందండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థల కంటే ప్రైవేట్ విద్యా సంస్థలలో చేర్పించడమే మంచిదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం కూలీ పనులు చేసే పలువురు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు తమలా తమ పిల్లలు పనులు చేయోద్దని ఉన్నత చదువులు చదివి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశిస్తుంటే మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం చేపడుతున్న పథకాలను ప్రజల ముందుకు తీసుకుపోవడంలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు విద్యార్థులతో భారీ వస్తువులను మోయిస్తుంటే మరోవైపు మధ్యాహ్న భోజనంలో సరైన భోజనం పెట్టకుండా, సరైన వసతులు కల్పించకుండా ఇబ్బందులు పెడుతుంటే ప్రభుత్వ వసతి గృహాల కంటే అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ వసతి గృహాలే నయమని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు విద్యనే కాదు, ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం అందించే ఆహారం విషయంలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు.



MENU

DAILY MENU TO THE POST - METRIC ST WELFARE HOSTELS DURING THE YEAR 2024-25 @ 2100/- MEDCHAL MALKAJGIRI DISTRICT

| Sl. No | Day | Break fast | Lunch | Dinner |
|---|---|---|---|---|
| | timing | 7.00 am to 8.00 am | 1.00 pm to 2.00 pm | 7.00 pm to 8.00 pm |
| 1 | MONDAY | Pulihora +BANANA | Rice + Vegetable curry+SAMBER | Rice + Vegtable curry + Sambar + Butter Milk +EGG |
| 2 | TUESDAY | Upma + Chutney+BANANA | Rice + Leafy dhal + Sambar | Rice + vegetable curry+ SAMBER + Butter Milk +EGG |
| 3 | WEDNESDAY | Tomato Rice + Sambar+BANANA | Rice + vege curry+sambar | Rice + Chicken curry + Butter milk |
| 4 | THURSDAY | Jeera rice + Sambar+BANANA | Rice + vegetable curry + Sambar | Rice + Leafy Dal + Rasam + Butter Milk + EGG |
| 5 | FRIDAY | Kichidi + Sambar+BANANA | Rice + Leafy Dal + Sambar | Rice + Vegetable Curry +Sambar+ Butter Milk + Egg |
| 6 | SATURDAY | PULOHARA+BANANA | Rice + vegetable curry +SAMBER | Rice + Vegetable curry + Sambar + Butter Milk + Egg |
| 7 | SUNDAY | Upma + Chutney | Rice +Leafy Dal + Sambar | Bagara rice + Chicken curry + Butter milk + RASAM |

## కల్తీ కల్లు మృతులకు

# రూ. కోటి ఇవ్వాలి

### - బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కూకట్‌పల్లిలో కల్తీ కల్లు తాగి ముగ్గురు చనిపోయిన ఘటనపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కల్తీకల్లు బాధితులను ఆయన బుధవారం పరామర్శించారు. ఈ ఘటనలో అస్వస్థులైన 22 మందికి చికిత్స జరుగుతోంది. కల్తీకల్లు ఘటనపై ప్రభుత్వం విచారణ జరిపించాలి. ఎక్కువగా పేదవారే తాగుతున్నారని, ఇది వారి ప్రాణాలకు ముప్పు తెస్తుంది. అందుకే ఈ షాపులను కట్టడి చేయాలన్నారు ఈటల. అలాగే, బాధితులకు వైద్యం అందించడంతో పాటు, మృతుల కుటుంబాలకు రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలని ఈటల డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోసం మద్యం అమ్మకాలను అతిగా ప్రోత్సహిస్తోందని, మందుల కంటే మద్యం షాపులే నిరంతరం నడుస్తున్నాయని ఆరోపించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588